


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com


ప్రకాశం బాపట్ల

శనివారం 27 సెప్టెంబరు 2025 పేజీలు 8




చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో ఐదో రోజు శుక్రవారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు, సతీమణి శిద్ధా లక్ష్మిపద్మావతి ఆధ్వర్యంలో శ్రీ వాసవి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.

వివరాలు 8 లో







శుక్రవారం సాయంత్రం దసరా నవరాత్రులను పురస్కరించుకుని విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గమ్మ అమ్మవారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్

# కనిగిరి ట్రిపుల్ ఐటికి నిధులు కేటాయించాలి

**ప్రభుత్వ హాస్టల్స్‌కు శాశ్వత భవనాలు అవసరం**

**3వ సారి ఆసెంబ్లీలో విద్యార్థుల సమస్యలపై గళం విప్పిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**

కనిగిరి, మేజర్‌న్యూస్ :వలసలు అధికంగా ఉన్న కనిగిరి ప్రాంతంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా గురుకుల పాఠశాల నిర్మాణం 75% వరకు పూర్తయి మిగిలిన 25% పెండింగ్‌లో ఉందని, రెండు సార్లు టెండర్లు పిలిచినా పాత రేట్ల కారణంగా పనులు ముందుకు సాగలేదని వివరించారు. దీంతో ఆప్రాజెక్ట్ 8 సంవత్సరాలుగా అర్ధాంతరంగా ఆగిపోయి పాడైపోయే పరిస్థితి నెలకొందని వివరించారు. ఎస్సీ హాస్టల్స్‌కు వెలిగండ్ల, హెచ్‌ఎంపాడు, పిసిపల్లి, సిఎస్‌పురం మండలాల్లో శాశ్వత భవనాలు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిదంగా బీసీ హాస్టల్స్‌కు కూడా వెలిగండ్ల, హెచ్ఎం పాడు, సిఎస్ పురం, పిసిపల్లి మండలాల్లో శాశ్వత భవనాలు లేవని, దాంతో విద్యార్థులు వలసలు వెళ్ళే పరిస్థితి ఏర్పడిందని వివరించారు. అలాగే, జ్యోతిరావు పూలే స్కూల్ ప్రస్తుతం టౌన్ కు దూరంగా గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేశారు. ఇది



ప్రైవేట్ భవనంలో నడుస్తోందని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇటీవల మంత్రి సవిత సందర్శించినప్పుడు ఇక్కడి పరిస్థితులను గమనించా రని గుర్తు చేశారు. ఈ పాఠశాలకు శాశ్వత భవనం మంజూరు చేయాలని కోరారు. ముఖ్యంగా ట్రిపుల్ ఐటి గురించి మాట్లాడుతూ, గతంలో మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ట్రిపుల్ ఐటికి శంకుస్థాపన చేసినా, ప్రస్తుతం ఈ కాలేజీ తాత్కా లికంగా ఒంగోలు, ఆర్ కె వ్యాలీ, నూజివీడు క్యాంపస్ లలో నడుస్తోందని తెలిపారు. మొత్తం 6,600 మంది విద్యార్థులు చదువుతుండగా, వీరు అద్దె భవనాల్లో ఉంటున్నారని, త్వరలో ఒప్పందాల గడువు ముగియ నుండటంతో విద్యార్థులు ఇబ్బందులు మిగతా 6లో...

# మూడు రోజుల్లో జిల్లాకు సిబిజి ప్లాంట్ బృందం రాక

**సంబంధిత దస్త్రాలు సిద్ధం చేయాలి**

**కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో ఏపి చీఫ్ సెక్రటరీ విజయానంద్ ఆదేశం**






ఒంగోలు, మేజర్‌న్యూస్: సిబిజి ప్లాంట్ (కంప్రెస్డ్ బయోగ్యాస్) ప్లాంట్ నిర్మాణానికి భూమి సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఏపీ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ విజయానంద్ దృష్టికి తీసుకువెళ్లారు. సిబిజి ప్లాంట్ నిర్మాణంపై నెల్లూరు, ప్రకాశం, పల్నాడు, తిరుపతి జిల్లాల కలెక్టర్లతో చీఫ్ సెక్రటరీ విజయానంద్ శుక్రవారం రాజధాని అమరావతి నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర మిగతా 6లో...

# సంచలనాత్మక డిజిటల్ అరెస్ట్ కేసు వారంలో కొలిక్కి

**జాతీయ స్థాయిలో తొలిసారిగా డిజిటల్ అరెస్ట్ కేసు చేధించిన జిల్లా పోలీసులు**

**చీరాల రిటైర్డ్ వైద్యుడి నుంచి రూ.1.10 కోట్లు స్వాహా చేసిన సైబర్ నేరగాళ్లు**

**రంగంలోకి దిగిన బాపట్ల పోలీసులు**

**అదుపులో కర్నాటకకు చెందిన ఇద్దరు నిందితుల నుంచి రూ.2.5లక్షలు స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్**

సూర్యప్రతినిధి, బాపట్ల: డిజిటల్ అరెస్ట్ అనే పదమే చట్టములో లేదని ఇటువంటి మోసాల పట్ల జనాలు అవగాహనతో ఉండాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. సంచలనాత్మకమైన చీరాల విశ్రాంత వైద్య ఉద్యోగి నుండి డిజిటల్ అరెస్ట్ పేరుతొ ఒక కోటి పది లక్షల నగదును సైబర్ నేరానికి పాల్పడిన కేసులో కర్నాటకు చెందిన ఇద్దరు ముద్దాయిలని అరెస్ట్ చేసి, వారి బ్యాంకు ఖాతాలో రూ.55లక్షల పెండింగ్‌లో ఉన్న లావా దేవీలుగా గుర్తించి, 2.5లక్షల నగదును జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం పోలీస్ ప్రధాన కార్యాలయంలోని సమావేశ హాలులో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు. చీరాల చెందిన



రిటైర్డ్ డాక్టర్ వీడియో కాల్ ద్వారా డిజిల్ అరెస్ట్ చేసి అతని వద్ద కోటి పదిలక్షలు బ్యాంకు ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. ఈక్రమంలో మిగతా 6లో...

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## సూరమ్మ అమ్మవారి ఆరాధన

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని గూడవల్లి గ్రామంలో శివకేశవాలయాలను నిర్మించి గ్రామ ప్రజల హృదయాలలో స్థానం సంపాదించుకున్న మాతృశ్రీ సూరమ్మ తల్లి అని వీరంకి బుల్లియ మాస్టర్ అన్నారు. బుధవారం గూడవల్లి గ్రామంలోని శ్రీ సూరమ్మ ఆలయం వద్ద గ్రామ పెద్దలు శ్రీ సూరమ్మ అమ్మవారి ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బుల్లయ్య మాట్లాడుతూ అమ్మ భక్తుల గుండెల్లో ఒక సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. ఈరోజు మన మధ్య లేకపోయినా అమ్మ ఆరాధన కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం జరపటం చాలా సంతోషంగా ఉంది అని ఆయన అన్నారు. అమ్మ ఆరాధనకు ప్రత్యేక ఏర్పాట్లు ప్రసాదాలను, అహ్లాదకరమైన కార్యక్రమం కోలాటంను ఏర్పాటు చేసి మహాయోగిని మాతృశ్రీ సూరమ్మ అమ్మగారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ వీరంకి సాంబశివరావు, వైస్ సర్పంచ్ పాగోలు కోటేశ్వరరావు, వీరంకి వెంకట శివ, రాయన రాంబాబు, వీరంకి రామకోటేశ్వరరావు, ఉయ్యూరు సుబ్బారావు, శౌంఠి వరప్రసాద్, తాత శ్రీరాములు పాల్గొన్నారు.



## జ్యోతి నారాయణ మృతి పార్టీకి తీరని లోటు

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జ్యోతి నారాయణరావు మృతి పార్టీకి తీరని లోటని రాష్ట్ర మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. అమర్తలూరు మండలం పాంచాలవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జ్యోతి నారాయణ రావు(డీలర్)(70)శుక్రవారం ఉదయం అనారోగ్య సమస్యల కారణాలతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆనందబాబు పాంచాలవరం గ్రామానికి వచ్చి నారాయణరావు పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ చేశారు. శాసనసభ్యులు ఆనంద బాబు వెంట మండల పరిధిలోని నాయకులు,గ్రామ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## స్వచ్ఛత హి సేవ నిర్వహించిన ఎంపీడీవో

కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలలో మురికి కుపాలుగా ఉన్న ప్రాంతాలను గుర్తించి శుభ్రం చేయాలని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం పంచాయతీ కూరగాయల మార్కెట్ వద్ద స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. కూరగాయల మార్కెట్ ముందు ఉన్న బండ్లను తీయించి చెత్తను తొలగించారు. బ్లీచింగ్ చల్లించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి,గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షులు రేడ్డంకారెడ్డి,కార్యదర్శి మురళీకృష్ణారెడ్డి, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ఫాగింగ్



కర్లపాలెం, మేజర్ న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దోమల నివారణకు పాగింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఆశా చక్రవర్తి,కార్యదర్శి షాహిమా,టీడీపీ నాయకులు మాడా శ్రీనివాసరావు, మునిపల్లే చిన్న,జనసేన పార్టీ నాయకులు గరిగంటి శ్రీనివాసరావు,బీసాబత్తుని రాజశేఖర్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో సాయిబాబా ఆరాధనోత్సవాలు





భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో బాబా వారి 107వ ఆరాధన ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన శుక్రవారం బాబా వారికి క్షీరముతో అభిషేకము నిర్వహించడం జరిగింది. అభిషేక కార్యక్రమంలో గోనుగుంట్ల హరీష్ కుమార్..కౌసల్య,తిరువీధుల బాలా జీ ఉదయభాస్కరి,అన్నదానం సుబ్రహ్మణ్య ప్రసాదు వెంకట శివ పార్వతి,గొడవర్తి శేషగిరిరావు,నాగలక్ష్మి కుమారి,చౌటా చంద్రశేఖర్..లక్ష్మీ ప్రసన్న దంపతులు పాల్గొని పూజలు జరిపారు. ప్రధాన అర్చకులు మురికిపూడి దుర్గాప్రసాద్ శర్మ భక్తులచే పూజలను నిర్వహింప చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీ వెంకటేశ్వర భజన సమాజం భట్టిప్రోలు వారు ఆర్గనైజర్ ఆత్మూరి మురళి సూర్యప్రకాశరావు (మురళి)భజన మండల సభ్యులు భజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాలను దేవ స్థాన అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు, ప్రధాన కార్య దర్శి మెంటా సాంబశివరావు, కోశాధికారి బూరెల కిరణ్‌కుమార్, బట్టు రమేష్‌బాబు, చెన్నగిరి పాపా రావు,జవ్వాది వెంకటేశ్వరరావు, కొన్నిపాటి వెంకటే శ్వరరావు,బూర్లె చంద్రశేఖరరావు, పంచపర్తి వెంకట పద్మావతి, దేవస్థాన కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## 5వ రోజుకు చేరిన శరన్నవరాత్రులు





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: దసరా ఉత్సవాలను పురస్కరించుకుని మండల పరిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం నాటికి ఐదవ రోజుకు చేరాయి. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి అమ్మవారు శ్రీ గాయత్రి దేవిగా,శ్రీ పార్వతి అమ్మవారు శ్రీ అన్నపూర్ణా దేవి గా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారి పూజలో మాటూరు జగన్నాథ రావు, వరఝాన్సీ,చిట్టా సాంబశివరావు, సావిత్రి,బూరెలే వెంకట సుబ్బారావు, ధనలక్ష్మి, తూనుగుంట్ల ఉమామహేశ్వరరావు.. కన్యాకుమారి,బూర్లే రామ ప్రసాదు..లలిత,గొల్లపూడి మురళీకృష్ణ వరప్రసాద్..మహాలక్ష్మి,ఎండూరి లక్ష్మీనారాయణ, మల్లేశ్వరి,బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, భాను ప్రత్యూష దంపతులు మరియు కాలంగి వీర వెంకట పాండురంగారావులు అమ్మవారికి పూజలు నిర్వహించారు. బతుకమ్మ పూజలను మాటూరి వెంకట నాగ స్వరూప రాణి,మాటూరు గృహలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. రాత్రి గం 7 లకు దేవస్థానం మహిళా కమిటీ సభ్యులైన మానేపల్లి శశికళ, పాలకుర్తి నిర్మల,తూనుగుంట్ల హారిక, మానేపల్లి వెంకట హృదయ ధనలక్ష్మి తదితరుల నిర్వహణలో శక్తి స్వరూపిణి దుర్గాదేవి ఆవాహనముతో 2 నుండి 10 సంవత్సరములు వయసు కలిగిన 9 మంది చిన్నారులకు కుమారి పూజలు నిర్వహించారు. లక్కీ డీప్ ప్రైజును అద్దేపల్లి కి చెందిన మద్దుల చంద్ర కిషోర్ కుమార్తె కుమారి నాగసాయి సౌమ్యశ్రీ స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమాలను దేవస్థానం అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా,కార్యదర్శి ఆలపాటి ఉపేంద్ర,కోశాధికారి మాజేటి వెంకటేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు,మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## పంచాయతీల ఆదాయ వనరులు పెంచుకోవాలి: ఎంపీడీవో



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ప్రతి గ్రామపంచాయతీ ఆదాయ వనరులను పెంపొందించుకునేందుకు చర్యలు చేపట్టాలని సంతనూతలపాడు ఎంపీడీవో డి.ఎస్.వి.ప్రసాద్ పేర్కొన్నారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయిలో జరిగిన సర్పంచులు, కార్యదర్శులు, డిజిటల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతేకాకుండా గ్రామపంచాయతీలు సొంతగా ఆదాయాన్ని పెంచుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. నూరు శాతం ఇంటి పన్నుల వసూలు ప్రక్రియను చేపట్టాలన్నారు. లైసెన్స్ ఫీజులు, సంతలు, మార్కెట్లు నిర్వహణ ద్వారా ఆదాయం పెంపుకు నడుం బిగించాలన్నారు. పంచాయతీల అభివృద్ధికి నడుం బిగించేలా చర్యలు చేపట్టాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో, రిసోర్స్ పర్సన్ పి.రవికుమార్ ప్రొజెక్టర్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. పంచాయతీల ఆదాయ వనరులు పెంపుపై ఆయన పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఈర్ల విజయలక్ష్మి, ఎస్.పుల్లయ్య, కార్యదర్శులు, వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మండలంలో బలిజ నాయకుల ఆందోళన



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో నెంబర్ 1793 పై పుల్లలచెరువు మండలంలోని కాపు, బలిజ నాయకులు తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. దొమ్మరి కులస్తుల పేరు మార్పు చేస్తూ 'గిరి బలిజ'గా మార్చడం ద్వారా తమ బలిజ కుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని వారు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు మండలంలోని కాపు, బలిజ నాయకులు స్థానిక డిప్యూటీ తహశీల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు. దొమ్మరి కులస్తులు కులం పేరు మార్పు కోరుకోవడం సహజమేనని, కానీ ఆ మార్పులో 'బలిజ' అనే పదాన్ని జోడించడం తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. తమ కుల గౌరవాన్ని నిలుపుతూ బలిజ కులంలోకి ఇతర కులాలను కలపరాదని, వెంటనే జీవో నెం.1793ను రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాసా ఆంజనేయులు, ముద్దా వెంకటేశ్వర్లు, దాసు కోటేశ్వరరావు, ముద్దా దాసయ్య, కాసా హనుమంతరావు, ముద్దా లక్ష్మయ్య, పసుపులేటి వెంకటేశ్వర్లు, పి.వెంకటే శ్వర్లు, పెద్దిశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## గృహప్రవేశంలో ఇమ్మడి కాశీనాథ్

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఐనాబత్తిన వారి నూతన గృహప్రవేశానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విజయరావు నరసింహా రావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, బెల్లంకొండ గోపి, ఆకుల వెంకట్, శివ సింగ్, పిచ్చయ్య, శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మహాలక్ష్మీదేవి అవతారంలో అమ్మవారు

నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం-గిరిపురంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రులు సందర్భంగా అమ్మవారు శ్రీ మహాలక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శమిచ్చారు. శుక్రవారం స్థానిక మండల తహశీల్దారు గాదంశెట్టి నాంచారయ్య-వెంకట రేణుకాదేవి, రవీంద్ర- నాగసాయిభవ్య దంపతులు అమ్మవారి కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి విగ్రహానికి 30 వేల రూపాయిలు అందజేసినందుకు ఆలయ నిర్వాహకులు నాంచారయ్య దంపతులను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## శ్రీమహాలక్ష్మీ దేవిగా వల్లూరమ్మ



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండ లంలోని వల్లూరు గ్రామం నందు వెలసిన శ్రీ వల్లూరమ్మ అమ్మవారి దేవస్థానం నందు శ్రీ వల్లూరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు, కుంకుమార్చనలు అమ్మ వారికి పూలతో ప్రత్యేక అలంకరణలు చేయటం జరిగినది. దేవి శరన్నవరాత్రులలో భాగంగా శ్రీ వల్లూరమ్మ అమ్మవారు ఐదవ రోజు శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారంలో దర్శనం ఇవ్వడం జరిగినది. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# కూష్మాండదుర్గ అవతారంలో శేషవాహనంపై ఊరేగింపు





త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం క్షేత్రంలోని శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు నైనానందకరంగా భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఈ క్రమంలో నాలుగవ రోజు అమ్మవారు కూష్మాండ దుర్గ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు అనంతరం కూష్మాండ దుర్గ అవతారంలోనున్న అమ్మవారిని శేష వాహనంపై నైనా ఆనందకరంగా అలంకరించి దేవాలయం ఆవరణలో ఆలయం చుట్టూ మహిళల చేత భక్తి శ్రద్ధలతో భక్తి గేయాలు

## మహిళలచే కోలాహలంగా కోలాట నృత్యాలు

పాడుతూ కోలాటంతో మహిళలు నృత్యం చేశారు. ఈ నృత్యాలు అమ్మవారిని దర్శించి వచ్చిన భక్తులను అలరింప చేశాయి. ఈ కార్యక్రమాన్ని దేవస్థానం కార్యనిర్వహణాధికారి అనిల్ కుమార్ దేవస్థానం పాలకమండలి చైర్మన్ సుబ్బారావు, ఆలయ ప్రధాన అర్చకులు ధూపాటి పాలంక ప్రసాద్ శర్మ, పాలకమండలి సభ్యులు, దేవస్థానం సిబ్బంది సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఈ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనం చేసుకున్న భక్తులకు కొందరు భక్తులు అన్న ప్రసాదాలను వితరణ చేశారు.



## రాష్ట్ర మంత్రి నిమ్మల కుమార్తె వివాహవేడుకల్లో కదిరి పార్థసారధి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ పవన్ కుమార్ వివాహవేడుకల్లో కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్ధసారధి, పలువురు ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులు శ్రీజ పవన్ కుమార్ లను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్ధసారధి, బల్క్ డ్రగ్ ఉత్పత్తిదారుల సంఘం జాతీయ అధ్యక్షుడు చందనరామేశ్వరరావు, సాయినార్ ల్యాబ్ డైరెక్టర్ తాతారావు, యస్.వి.నాయుడు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## 28న విశ్వబ్రాహ్మణ యువతీ యువకులకు ఉచిత వివాహ పరిచయ కార్యక్రమం

పొదిలి, మేజర్‌న్యూస్: జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం సహకారంతో విశ్వకర్మ ఫౌండేషన్ ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీన ఒంగోలు రంగారాయుడు చెరువు ఎదురు రోడ్లోని ఎల్బీజీ భవన్ లో ఉదయం 10 గంటలకు పెళ్లి కావాల్సిన విశ్వబ్రాహ్మణ యువతీ యువకులకు ఉచిత వివాహ పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కోశాధికారి రాచర్ల శేఖర్, అధికార ప్రతినిధి పూలుకూరి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు గుత్తికొండ కళ్యాణ్ లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కోడూరు శేష బ్రహ్మాచారి. డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసచారి. ప్రధాన కార్యదర్శి కుందుర్తి సీతారామాంజనేయులు హాజరవుతారన్నారు. కావున పెళ్లి కావలసిన విశ్వబ్రాహ్మణ యువతీ యువకులు వారి తల్లిదండ్రులు హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## మహాలక్ష్మి అమ్మవారిగా పూజలు అందుకున్న పార్వతి అమ్మవారు



పంగులూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం పంగులూరు శ్రీ పార్వతి సమేత భీమలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఐదవరోజు మహాలక్ష్మి అమ్మవారిగా పార్వతి అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం అర్చకులు చందలూరి సునీల్ శర్మ భీమ లింగేశ్వరస్వామి వారికి పలు రకాల ద్రవ్యాలతో అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన పలు పూజలు నిర్వహించారు. రూ.50, రూ.100, రూ.500 నోట్ల రూపాయలతో ప్రత్యేకమైన దండలుగా చేసి అమ్మవారిని అలంకరించారు. స్వామివారిని అమ్మవారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. నవరాత్రి ఉత్సవాలను ఆలయ చైర్మన్ జాగర్లమూడి బుచ్చయ్య, ఈవో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. వందలాది మంది భక్తులు స్వామి వారిని అమ్మవారిని దర్శించి భక్తితో పూజలు నిర్వహిస్తున్నారు.

## శ్రీ మహాలక్ష్మిదేవి అమ్మవారుగా భక్తులకు దర్శనం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చీమకుర్తి పట్టణంలోని రెడ్డిబజార్‌లో ఏర్పాటుచేసిన ప్రత్యేకంగా అలంకరించిన పూజ మండపంలో శుక్రవారం శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి పూజా కార్యక్రమంలో బివిఎస్ఆర్ ఫర్నిచర్ మాల్ అధినేత బొమ్మిశెట్టి సతీష్ ధర్మపత్ని సుస్మిత లచే పురోహితులు జి. సురేష్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు చుట్టుప్రక్కల నుండి భక్తులు భారీగా హాజరయ్యారు. పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు బొమ్మిశెట్టి సతీష్, సుస్మిత దంపతులు ప్రసాదాన్ని అందజేశారు.

## పంగులూరులో పంట కోత ప్రయోగాలపై శిక్షణ



పంగులూరు, మేజర్‌న్యూస్: పంట కోత ప్రయోగాలపై రైతు సేవా కేంద్రాల సిబ్బందికి శుక్రవారం పంగులూరులోని రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ శాఖ అధికారి డి.సుబ్బారెడ్డి అధ్యక్షతన శిక్షణ నిర్వహించారు. ఈసందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ పంట కోత ప్రయోగాల వలన గ్రామాల్లో రైతాంగం సాగుచేసిన పంటల దిగుబడి పై అంచనా వస్తుందని అన్నారు. పంటల దిగుబడి ఎకరానికి ఎన్ని క్వింటాళ్లు వస్తుందో కచ్చితంగా అంచనా వేయగలమని తెలిపారు. సరాసరి దిగుబడి గనుక తక్కువ వచ్చినట్లయితే పంటల భీమా చేయించుకున్న రైతుకు బీమా పరిహారం పొందే అవకాశం ఉంటుందని అన్నారు. ఏ ఎస్ ఓ ఎన్ అనూష మాట్లాడుతూ, పంట కోత ప్రయోగాలు వ్యవసాయ రంగంలో ప్రధానమైనదని అన్నారు. గ్రామ, జిల్లా, రాష్ట్ర ,దేశీయంగా కూడా ఆహార ధాన్యాల ఉత్పత్తిని తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## గణపవరంలో ఎల్లమ్మ తల్లికి దసరా శరన్నవరాత్రి పూజలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని గణపవరం గ్రామంలో గ్రామ పెద్దకాపులు పంతంగి వంశస్థులు నూతనంగా ప్రతిష్టించిన ఎల్లమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం ఘనంగా పూజ జరిగాయి. దసరా దేవి శరన్నవరాత్రుల సందర్భంగా శుక్రవారం మహిళలు ఉపవాసాలతో భక్తి శ్రద్ధలతో ఎల్లమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు గ్రామపెద్దకాపులు పంతంగి వంశీయుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు సతీష్ అమ్మవారికి ఎదురుగా ఉన్న పోతురాజుకువేదమంత్రలతో పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.శుక్రవారం కావడంతో ప్రత్యేకంగా భక్తులు కుంకుమార్చన చేసి నైవేద్యం చెల్లించి కర్పూర నీరాజనాలు చెల్లించారు.

## నారాయణరెడ్డికి పూర్వ విద్యార్థులు ఘన సన్మానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ వివేకానంద ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ గిద్దలూరు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం1980 1984 డిగ్రీ ఫైనల్ ఇయర్స్ వారిచే విట్ట సుబ్బరత్నం కళ్యాణ మండపంలో ఘనంగా శుక్రవారం నిర్వహించటం జరిగినది. గత 30 సంవత్సరాల నుంచి స్వచ్ఛందంగా అనాథ శవాలకు అత్యక్రియలు పలు రకాల సేవలు చేస్తున్నటువంటి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారిని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కమిటీ వారు ఘనంగా శాలువా పూలమాల మెమెంటోతో నాతోపాటు మరో ఐదు మందిని ఘనంగా సత్కరించారు. బియస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ శ్రీ వివేకానంద సైన్స్ అండ్ ఆర్ట్స్ కాలేజీ, పూర్వపు విద్యార్థుల కమిటీ సభ్యులకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ రెడ్డి, యల్లా శ్రీనివాసులు, బొబ్బడి పాండు, జెవి మోహన్ గౌడ్ ఫిల్మ్ డైరెక్టర్, ప్రొడ్యూసర్ హైదరాబాద్, కెప్టెన్ డాక్టర్ వి.బాలిరెడ్డి, ప్రిన్సిపల్ సరస్వతి డిగ్రీ కాలేజ్ గిద్దలూరు, కే.తిరుపతిరెడ్డి, మానవత జిల్లా సభ్యులు యేసయ్య, నాలుగు సంవత్సరాల పూర్వపు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలు స్వయం పోషకాలుగా మారాలి: ఎంపిడివో




నాగులప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలపరిషత్ కార్యాలయం నందు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌కు గ్రామ పంచాయతీ సొంత నిధుల పెంపుదలపై శుక్రవారం శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్నీ స్థానిక ఎంపిడివో తేళ్ళ రవికుమార్ శిక్షణను ప్రారభించి మాట్లాడుతూ గాంధీ కలలు కన్న గ్రామస్వరాజ్యం స్థాపనకు గ్రామపంచాయతీలు ఆర్థిక స్వయం సమృద్ధి సాధించాలి అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ఆర్థిక సంఘం గ్రాంటులు, కేటాయింపులు, శాలరీ, గౌరవ వేతనాలు, తలసరి ఆదాయం వంటి నిధులుతో పాటు పన్నులు, పన్నేతర చార్జీలు, రుసుములు, వినియోగ చార్జీలు వంటి ఆదాయ పెంపుదలకు కృషి చేయాలి అన్నారు. తదుపరి రిసోర్స్ పర్సన్స్ ఎన్. మురళీ మోహన్, కె. దేవదానం దృశ్య శ్రావణ విధానం ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో సర్పంచులు, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

**CHIMAKURTHY MUNICIPALITY**

**E-Procurement tender notice No. 24/2025-26/CMC, 25/2025-26/CMC & 26/2025-26/CMC, Dt. : 26-09-2025**

Nit No. 24/2025-26/CMC, 25/2025-26/CMC & 26/2025-26/CMC, Dt. : 26-09-2025 (3 works)

Total Estimation Cost : Rs. 260.50 Lakhs
Bid Document Download start Date : 27-09-2025 at 10.00 AM
Bid Document Download end Date : 13-10-2025 at 4.00 PM
Last Date & Time for Receipt of Bids : 13-10-2025 at 4.30 PM
Price Bid Opening Date : 13-10-2025 at 04.35 PM
Further Details can be seen at 'e' procurment Market place in www.eprocurement.ap.gov.in officer inviting bids Cmmissioner, Chimakurthy Municipality, Chimakurthy, Andhra Pradesh.

Commissioner
Chimakurthy Municipality



## ధనలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారు

దొనకొండ, మేజర్‌న్యూస్: దసరా ఉత్సవాల్లో భాగంగా ఆనందఆశ్రమంలో వేంచేసియున్న శ్రీ ఈశ్వరి దేవి ఐదవ రోజు ధనలక్ష్మి అమ్మవారుగా దర్శనమిచ్చారు. పూజారి మణిబాబు శర్మ అమ్మవారికి గణపతి పూజ పంచమ అఖండ స్థాపము, పంచామృత అభిషేకాలు, శ్రీలక్ష్మి అష్టోత్తర శతనామావళి, శ్రీ చక్రార్చన, కుంకుమార్చనలు నిర్వహించి శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వార్లకి ప్రత్యేక అలంకరణచేసి మహా నైవేద్యాలతో మంగళహారతి నిర్వహించారు. ఆలయ ధర్మకర్త భైరవానంద స్వామి ఆరవ రోజు శాఖంబారి దేవిగా అమ్మవారు దర్శనమిస్తారని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. చిన్నగుడిపాడు గ్రామ వాస్తవ్యులు గుడిపాటి కోటేశ్వరరావు, సుబ్బులు దంపతులు అల్పాహారం ఏర్పాటు చేశారు.

## మేదరమెట్లలో లక్ష్మీదేవిగా ...



కొరిశపాడు , మేజర్‌న్యూస్: కొరిసపాడు మండలం మేదరమెట్ల గ్రామంలోని కనకదుర్గ సమేత మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఐదవరోజు అమ్మవారిని 2లక్షల నగదుతో లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.విశేషంగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు చందలూరు జగదీష్ శర్మ నేతృత్వంలో విశేష పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు వడ్లమూడి సురేంద్ర ఏర్పాట్లను పర్యవేక్షించారు. పూజా కార్యక్రమాల అనంతరం ప్రసాద వితరణ జరిగింది.



## పెద్దమ్మతల్లికి మహాలక్ష్మిదేవి అలంకరణ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విజయదశమి పండుగ సందర్భంగా సిఎస్ పురంలోని వి.ఆర్.నగర్ నందు వెలసిన శ్రీరాచూరి పెద్దమ్మతల్లి దేవస్థానం నందు ఐదవరోజు శుక్రవారం అమ్మవారిని మహాలక్ష్మిదేవి అలంకరణ చేసి అర్చకులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం పెద్దమ్మతల్లి మూలవిరాట్టుకు పంచామృత అభిషేకం నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో మహాలక్ష్మిదేవి అలంకరణ చేసి కుంకుమార్చన విశేష పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పెద్దమ్మతల్లిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పెద్దమ్మతల్లి దేవస్థానం నందు ప్రతిరోజూ అమ్మవారిని విశేష అలంకరణ చేసి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు భక్తులు పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.

# గంజాయిపై ఇక సమరమే..!

- గంజాయి అక్రమ రవాణాను ఏమాత్రం ఉపేక్షించం
- జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ వినోద్ కుమార్






సూర్య ప్రతినిధి బాపట్ల

బాపట్లను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో మాదకద్రవ్య నివారణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలో ఈగల్ టీంలను ఏర్పాటు చేసి మాదక ద్రవ్య వినియోగం వలన కలిగే నష్టాలను గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. జిల్లాలో నిషేధిత మాదకద్రవ్యాల వినియోగం, అమ్మకాలపై కేసులు నమోదు చేయాలన్నారు. పాఠశాలల్లో డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. అన్ని శాఖలు పోలీస్ శాఖకు సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలిపారు. మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అధికారులు వారి ప్రాంతాల్లో సమస్యాత్మక ప్రదేశాలు గుర్తించి వాటిలో గల పాత భవనాలు, పాత బస్సులు ఉండకుండా చూడాలన్నారు. అక్కడ అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటాయని అన్నారు. వాటిని అరికట్టాలని అన్నారు. ఆ ప్రదేశాలలో సీసీ కెమెరాలు, లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి బాపట్ల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.బాపట్ల జిల్లాలో గంజాయి సరఫరా, అమ్మే వాళ్ళు స్టువర్ట్ పురం, చీరాల ప్రాంతంలో ఉన్నారని .. జిల్లాలో 14 యాంటీ గంజాయి టీంలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గంజాయి రవాణాను పట్టుకోవడం జరుగుతుందని జిల్లాలో ఎన్ డి పి ఎస్ యాక్ట్ కేసుల్లో 38 మందిని పదేపదే నేరం చేసేవారిగా గుర్తించడమైనదని అన్నారు. డ్రగ్స్ హాట్ స్పాట్లను గుర్తించాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాకు వచ్చే రైళ్లు కూడా తనిఖీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎక్కడైనా గంజాయి అమ్ముతున్న, కొంటున్న సదరు వ్యక్తుల వివరాలను 1972 టోల్ ఫ్రీ నెంబరుకు తెలియజేయాలని ఆయన తెలిపారు. అట్లు తెలిపిన వారి సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రామాంజనేయులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వెంకటేశ్వరరావు, బీసీ సంక్షేమ అధికారి రాజ్ దేబోరా, బాపట్ల రేపల్లె చీరాల రెవెన్యూ డివిజన్ అధికారులు, ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## ఆర్యవైశ్య నేతలను సన్మానించిన పందిటి హరీష్

పామూరు, మేజర్‌న్యూస్: దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా పట్టణంలో వెలసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సారె సమర్పించడానికి వచ్చిన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజర్ పల్లపోతు వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొగ్గవరపు సుబ్బారావు, జిల్లా ఆర్యవైశ్య నాయకులను, ఆర్యవైశ్య సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు పందిటి హరీష్ శుక్రవారం తన నివాసానికి ఆత్మీయంగా ఆహ్వానించి, సన్మానించారు. సాంప్రదాయ పద్ధతిలో ఫలాహార విందు ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఉత్సాహభరిత ఊరేగింపుతో ఆలయానికి చేరి అమ్మవారికి సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు వెంకటేశ్వర్లు, బొగ్గవరపు సుబ్బారావు, కన్యకా పరమేశ్వరి దేవస్థాన చైర్మన్ కోట నరసింహారావు, ఉపాధ్యక్షులు మంచిగంటి మధు, సెక్రెటరీ గాదంశెట్టి గురు నారాయణ, క్యాషియర్ దర్శి రాజేష్, కొత్తూరు గోపాల్, మెంటా నరసింహారావు, సోమిశెట్టి శ్రీనివాసులు, సోమిశెట్టి లక్ష్మీనారాయణ, ఆర్యవైశ్య ప్రముఖులు, ఆర్యవైశ్య గణేశ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మీదేవిగా కామాక్షి అమ్మవారు దర్శనం








సిఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలోని అతిపురాతన మహిమాన్విత శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం నందు విజయదశమి పండుగ సందర్భంగా జరుగుతున్న దసరా ఉత్సవాలలో ఐదవరోజు శుక్రవారం శ్రీకామాక్షి అమ్మవారిని మహాలక్ష్మీదేవి అలంకరణ చేసి పూజలను దేవస్థానం అర్చకులు కొల్లిపర శ్రీకృష్ణశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం శ్రీకామాక్షి అమ్మవారికి చంద్రమౌళీశ్వరస్వామికి పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయదాతలచే దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం మహాలక్ష్మీదేవి అలంకరణలో ఉన్న అమ్మవారికి పూజలుచేసి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని భజనలు భక్తిపాటలతో పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నేడు ఏజీపీగా బత్తుల రామకోటయ్య బాధ్యతల స్వీకరణ



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి కోర్టు భవనముల సముదాయం వద్ద ప్రభుత్వ సహాయ న్యాయ వాది(ఏ.జీ.పీ.)గా నియమి తులైన బత్తుల రామకోటయ్య శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించ నున్నారు. న్యాయవాదిగా, రాజకీయ విశ్లేషకులుగా పేరొందిన ఆయనకు కూటమి ప్రభుత్వం అద్దంకి కోర్టు భవనముల సమదాయం వద్ద ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా నియమించారు. సంతమాగులూరు మండలం పుట్టావారిపాలెంకు చెందిన ఈయన న్యాయవాదిగా అద్దంకిలో స్థిరపడ్డారు. తెదేపా బాపట్ల జిల్లా న్యాయవిభాగం అధ్యక్షులుగా పని చేశారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన భూహక్కు చట్టం, మూడు రాజధానులు, ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు అరెస్టు వంటి అంశాలపై అనేక సభల్లో తన వాణి వినిపించారు. శనివారం బాధ్యతలు స్వీకరించనున్న ఆయనకు స్నేహితులు, బంధువులు అభినందనలు తెలుపుతున్నారు.

## శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకరణలో అనఘా లక్ష్మీ అమ్మ



అద్దంకి, మేజర్‌న్యూస్: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని ధన్వంతరి దత్తపాదుకా క్షేత్రంలో ఐదవ రోజు శుక్రవారం అనఘా లక్ష్మీ అమ్మవారిని శ్రీ మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. లలితా సహస్రనామం, దేవి ఖడ్గమాలా స్తోత్రం, త్రిశతి పారాయణ ముత్తైదువులచే సామూహిక కుంకుమార్చన ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు నాగసూరి హనుమత్ ప్రసాద్ పర్యవేక్షించారు. పూజా కార్యక్రమాల అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది.



## మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్నముప్పలపాడులో శ్రీశ్రీశ్రీ బాల త్రిపుర సుందరి సంగమేశ్వర స్వామి వారి గుడిలో దేవి శరన్నవరాత్రులు ఆలయ పూజారి పాపరాజు సుబ్రహ్మణ్య శర్మ, గ్రామ ప్రజల సహాయ సహకారముతో శుక్రవారం అమ్మవారు మహాలక్ష్మి గాజుల అలంకారంతో అవతారంలో ప్రత్యేక దర్శనాలతో పూజలందుకున్న అమ్మవారు. గ్రామంలోని వారందరూ అమ్మవారిని పూజించి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. అక్టోబర్ రెండవ తేదీ వరకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా గ్రామస్తులకు పూజారి పాపరాజు సుబ్రహ్మణ్య శర్మ తెలియజేయడం జరిగింది.

# మహిళల ఆరోగ్యంతోనే సమాజాభివృద్ధి






దర్శి, మేజర్‌న్యూస్: మహిళల ఆరోగ్యంతోనే సమాజ అభివృద్ధిఅని, మహిళల ఆరోగ్య భద్రతతో పాటు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాళ్ళ అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రవేశపెట్టారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. స్వస్థ నారీ – సశక్త్ పరివార్ అభియాన్ పథకంలో భాగంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం మెడికల్ క్యాంపును దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన ఈ మహా శక్తి మహిళలకు గొప్ప శక్తిని ఇస్తుందన్నారు. అందులో భాగంగా మన ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా ప్రతివారం మహిళల ఆరోగ్యం భద్రతపై ఇలాంటి మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబంలోని అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటారు. మహిళల ఆరోగ్యం సమాజ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. దేశంలోనే తొలిసారిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపొందించిన డ్వాక్రా సంఘాలు అనేకమంది మహిళలలో కుటుంబాలలో ఆర్థిక భరోసాను ఇస్తున్నాయని వడ్డీ లేని రుణాలు ఇస్తూ వారు స్వయం ఉపాధికి డ్వాక్రా సంఘాల ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుంది. అదే విధంగా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంగా అనేక రాయితీలుస్తూ ప్రోత్సహించడం జరుగుతుందన్నారు ఇటీవల పొదిలిలో కూడా మహిళల పట్ల వైసీపీ అల్లరిమోకలు చేసిన దాడి చూసాం. రాజధాని రైతులు పట్ల వైసీపీ మీడియాలో వాడిన పదజాలం విన్నాం మహిళలు గౌరవించని నాయకులు పార్టీలు మనుగడ ఉండమని ఆమె జోష్యం చెప్పారు గుండె జబ్బులతో బాధపడేవారు చాతి నెప్పి రాగానే ప్రభుత్వాసుపత్రికి రావాలని ఆమె సూచించారు. గ్యాస్ ట్రబుల్ అని నిర్లక్ష్యం చేయవద్దన్నారు వెంటనే డాక్టర్ను సంప్రదించడం అవసరమన్నారు. 45,000 రూపాయల ఈ స్టెపిన్ అనే ఇంజక్షన్ మన దర్శి ప్రభుత్వ వైద్యశాల నందు ఉచితంగా ఇస్తారు. గుండె నొప్పి రాగానే గంటలోపు ఆ ఇంజక్షన్ తీసుకుంటే ప్రాణాలకు ప్రమాదం ఉండదని ఆ తరువాత ఉన్నత వైద్యశాలకు వెళ్లవచ్చునని ఆమె సూచించారు. గుండ నొప్పి అని హాస్పిటల్‌కి వచ్చి ఉచితంగా ఈ స్టెపిన్ అనే ఇంజక్షన్ తీసుకొని ఆరోగ్యంగా ఉన్న ఇద్దరినీ ఈసందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ సన్మానించి ప్రాణాలు కాపాడిన డాక్టర్స్ అభినందించారు. అనంతరం ఆరోగ్య శాఖా మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ సహకారంతో మంజూరైన 6 లక్షల రూపాయల విలువగల డిజిటల్ ఎక్సరే మిషన్‌ని గొట్టిపాటి లక్ష్మీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వస్థ్ నారీ – సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నూడల్ అధికారి బెజవాడ శ్రీవాణి, దర్శి ప్రభుత్వ వైద్యశాల సూపరింటెంట్ టి.జి.ఆనంద్ బాబు, వైద్యశాల డాక్టర్స్, సిబ్బంది, ప్రముఖ సంఘసేవకులు జి.వి.రత్నం, ప్రజలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా రెచ్చగొట్టే పోస్టులు పెడితే తోలుతీస్తాం: ఎస్పీ



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికగా వ్యక్తులను కించపరిచే విధంగా పోస్టులు చేసిన వ్యక్తిని బాపట్ల జిల్లా మార్టూరు పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కేసు సంబంధించిన వివరాలను బాపట్ల జిల్లా కార్యాలాయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పి ఉమామహేశ్వర్ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న సీఎం నారా చంద్రబాబు నాయుడు, సీఎం కుటుంబ సభ్యులను వ్యక్తిత్వ హననం చేస్తూ అసభ్యకర పదజాలంతో సమాజంలో కొన్ని వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన క్రమంలో మార్టూరు మండలం ద్రోణాదుల గ్రామానికి చెందిన గద్దె అశోక్ అను అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు మార్టూరు పోలీసులు క్రైం.165/2025 యు/ఎస్ 196(1), 352, 353(2), 356(2) బిఎన్‌యస్, 67 ఐటి యాక్ట్ ఆఫ్ మార్టూరు అర్బన్ పియస్‌గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి సదరు పోస్టును పెట్టిన ద్రోణాదుల గ్రామానికి చెందిన వి.భాగ్య రావు వ్యక్తిని అరెస్టు చేశామన్నారు. సోషల్ మీడియా పై పోలీస్ శాఖ నిఘా ఉంచడం జరిగింద న్నారు. సోషల్ మీడియా వేదికలలో మహిళలు, ఇతరులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినా, వ్యక్తిత్వ హననానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## టిడిపి బూత్ ఇంచార్జి వివాహంలో గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని పాపిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ చౌటూరి శ్రీరామకృష్ణ పాల కుమారి దంపతుల కుమారుడు, టిడిపి బూత్ ఇంచార్జి యువ రత్న వివాహ కార్యక్రమానికి దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ హాజరయ్యారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ బూత్ ఇంచార్జి యువరత్న, గీతాంజలి వివాహ మహోత్సవానికి హాజరై వివాహ శుభాకాంక్షలను దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలియజేశారు. డాక్టర్ లక్ష్మిని పాపిరెడ్డి పాలెం ఎస్టీ కాలనీ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, సానే సుబ్బయ్య, పాపిరెడ్డి పాలెం గ్రామ టిడిపి నాయకులు మార్తుల కోటి రెడ్డి, మార్తుల యలమంద రెడ్డి, మహిళలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఉమామహేశ్వరపురం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో విద్యార్థులు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు పేర్ని తిరుపతి స్వామి తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల టంగుటూరు నందు జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ సబ్ జూనియర్స్ బాలబాలికల ఎంపికలో బాలికల విభాగంలో 9 మంది బాలికలు, బాలుర విభాగంలో ఒక బాలుడు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.మాధవి వ్యాయామ ఉపాధ్యాయులు పేర్ని తిరుపతి స్వామి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

## సర్పంచులకు కార్యదర్శులకు శిక్షణ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రంగ సుబ్బారాయుడు అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యదర్శుల సర్పంచులకు గ్రామం నందు ఓన్ సోర్స్ రెవెన్యూ వనరులు పెంపొందించు విషయంపై క్లాసులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్స్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.



## దివ్యాంగులు, ఎస్టీలు సమస్యలపై దృష్టి పెట్టాలి

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: ఎస్టీలు, దివ్యాంగుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఎస్టీలు, దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నాలుగో శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల వద్దకు కలెక్టర్ ప్రత్యేకంగా వెళ్ళి వారి నుండి వినతి పత్రాలను స్వీకరించారు. ఎస్టీలు, దివ్యాంగుల నుంచి వచ్చిన వినతి పత్రాలకు తక్షణమే న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. దివ్యాంగులు, ఎస్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులకు అధికారులు అలసత్వం లేకుండా వెంటనే స్పందించాలని కలెక్టర్ అన్నారు. అదేవిధంగా స్థానిక కార్యాలయాలు చుట్టూ వీరిని తిప్పుకోకుండా సాద్యమైనంత త్వరగా సవస్యను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సంయుక్త కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గరుడోత్సవం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని భూ సమేత భావనారాయణ స్వామి దేవలయంలో జరుగుతున్న దసర బ్రహ్మోత్సవాలల్లో బాగంగా శుక్రవారం స్వామి తమ ఇష్ట వాహనమైన గరుడునిపై గ్రామ పుర వీధులలో ఊరేగుతూ భక్తులను దర్శనమిచ్చారు. అలయ పూజరులు వలివేటీ రామనుజం, అలహరి లక్ష్మీ నరసింహచార్యాలు, రాము ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



## 75 లక్షల రూపాయలతో అమ్మవారికి అలంకరణ

దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో దసరా శరన్నవరాత్రులను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఎన్.ఎస్.పి కాలనీలో గల కనకదుర్గ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఐదవ రోజు అమ్మవారు మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. అమ్మవారు ప్రత్యేక పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఓ భక్తుడు 75 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన కరెన్సీ దండలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. మహాలక్ష్మి దేవి రూపంలో ప్రత్యేకంగా అలంకరించిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. 75 లక్షల రూపాయల కరెన్సీ నోట్లతో అలంకరించిన అమ్మవారిని, మండపాన్ని చూసేందుకు దర్శి ప్రజలు కనకదుర్గమ్మ అమ్మవారి గుడికి తరలివచ్చారు.

## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి: గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆకాంక్షించారు. ఆయన త్వరలోనే ఆరోగ్యం, శక్తిని పొందాలని, ఆంధ్రప్రదేశ్‌కు తన సేవతో మమ్మల్ని ఇలాగే ప్రేరేపించాలని భగవంతున్ని కోరుకుంటున్నాను. అలాగే ఓజి సినిమాతో అద్భుత విజయాన్ని సాధించిన పవన్ కళ్యాణ్ తన అభిమానులతో ఆ విజయాన్ని కలిసి జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీకోరారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని డాక్టర్ లక్ష్మి ఆకాంక్షించారు.

## మోహినీదేవి అలంకరణలో త్రిముఖదుర్గాదేవి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో ఐదవరోజు శుక్రవారం త్రిముఖదుర్గాదేవిని మోహినీ దేవి అలంకరణ చేసి పూజలు నిర్వహి ంచారు. ఈసందర్భంగా ఉదయం శ్రీత్రిముఖ దుర్గభర్గు లేశ్వర స్వామి, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వర స్వామి ఇతర శివలింగాలకు దేవస్థానం కార్య నిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి, నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందర రాజు ఆధ్వర్యంలో దేవస్థానం అర్చకులు పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజల ను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు పాల్గొని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం ఆవరణలో ప్రత్యే కంగా అలంకరించిన మండపంలో త్రిముఖదుర్గాదేవిని గాయత్రీదేవిగా అలంకరణ చేసి వివిధ హెూమపూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఉభయదాతలు పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దసరా ఉత్సవాల సందర్భంగా దేవ స్థానం ఇఓ వంశీకృష్ణారెడ్డి, నిర్వాహకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు భక్తుల కు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకుల బృందం, సిబ్బంది, భక్తులు, పర్యాటకులు పాల్గొన్నారు.

## తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాత

### - చాకలి ఐలమ్మ బాణాల రామయ్య -



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాత చాకలి ఐలమ్మ అని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య అన్నారు. త్రిపురాంతకం మండలంలోని స్థానిక సీపీఐ కార్యాల యంలో శుక్రవారం చాకలి ఐలమ్మ 130 జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆమె చిత్ర పటానికి బీసీ నాయకులు కోటి పూలమాల వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా బాణాల రామయ్య మాట్లాడుతూ అయిలమ్మ భూపోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు నాలుగు వేలమంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు. తద్వారా 10లక్షల ఎకరాల భూమి పంపకం జరిగింది అయన వివరించారు. పెత్తనం దారులు ఎన్ని రకాలుగా నష్టపరచిన యర్రజండాను వీడని వీర మహిళా చాలకి ఐలమ్మ అన్నారు. అగ్రకులాల స్త్రీలు,దొరసానులు తమను కూడా 'దొర'అని ఉత్పత్తి కులాల (బీసీ కులాల) చేత పిలిపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడిన వారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.శ్రీనివాస్, వెంకట్రావు, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పోతవరం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### మోటార్ సైకిల్ ను ఢీకొట్టిన ప్రైవేట్ కాలేజీ బస్సు

### ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతి



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామ సమీపంలో శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసు కుంది. హెచ్ఎంపాడు గ్రామా నికి చెందిన మచ్చ బ్రహ్మయ్య (21), వెలిగండ్ల మండలం కుళ్ళగుంట్ల గ్రామానికి చెందిన బండ్లమూడి గురు విష్ణు( 23), విజయవాడలోని ఆర్కే ఇంజనీరింగ్ కాలేజ్, సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుకుంటున్నారు. వీరు ఇరువురు శు క్రవారం విజయవాడ నుండి స్వగ్రామాలకు మోటార్ సైకిల్ పై బయలు దేరారు. మార్గమధ్యలోని పోతవరం సమీపంలో కంబాలపాడు నుండి పొదిలి వైపు వస్తున్న ఒక ప్రైవేటు కాలేజీకి సంబంధించిన బస్సు మోటార్ సైకిల్‌ను ఢీ కొట్టింది. దీంతో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న మచ్చ బ్రహ్మయ్య, బండ్లమూడి గురువిష్ణులు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పొదిలి ఎస్సై వి.వేమన తమ సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సూపర్ జీఎస్టీ, సేవింగ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంచాలి

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో ఏపి చీఫ్ సెక్రటరీ విజయానంద్ ఆదేశం





ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై ప్రజలకు స్పష్టంగా వివరించాలని ఏపీ చీఫ్ సెక్రటరీ విజయానంద్ తెలిపారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్, పీఎం కుసుమ్, అన్న క్యాంటీన్లు, చెత్త సేకరణలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాజధాని అమరావతి నుంచి శుక్రవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రకాశం నుంచి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు హాజరయ్యారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ ద్వారా కలిగే ప్రయోజనాలపై పండుగ వాతావరణంలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఏపీ చీఫ్ సెక్రటరీ తెలిపారు. దసరా నుంచి దీపావళి పండుగ వరకు ఈ కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు జీఎస్టీ ద్వారా కలిగే నష్టాన్ని, రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్న విషయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. పీఎం కుసుమ్ కింద ప్రకాశం జిల్లాలో భూ సేకరణ చేపట్టాలన్నారు. వర్షాకాలంలో తాగునీరు కలుషితం గాకుండా చూడాలన్నారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టాలని ఆయన పలు సూచనలు చేశారు. పీఎం కుసుమ్ కింద ప్రకాశంలో ఏర్పాటు చేసే ప్రాజెక్టు కొరకు 77 ఎకరాల భూమి కేటాయించామని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు చీఫ్ సెక్రటరీ విజయానంద్‌కు తెలిపారు. ప్రజల సంతృప్తి స్థాయి పెంచడమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నామన్నారు. ఒంగోలు అన్నా క్యాంటీన్‌లో నాణ్యతా ప్రమాణాలతో భోజనం, అల్పాహారం ప్రజలకు అందుతున్నాయన్నారు. ప్రజల సంతృప్తి స్థాయి మరింత మెరుగుపడేలా ప్రణాళికలు రూపొందించుకుని చర్యలు తీసుకుంటున్నామ న్నారు. సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని సి.ఎస్‌కు కలెక్టర్ వివరించారు. ఈసమావేశంలో జిల్లాసంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, అనుబంధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంచలనాత్మక డిజిటల్ అరెస్ట్ కేసు వారంలో కొలిక్కి

మొదటి పేజీ తరువాయి



మోసపోయిన బాధితులు చీరాల పోలీసులను ఆశ్రయించగా ప్రత్యేక టీం ద్వారా రంగంలోకి దిగి..జాతీయ స్థాయిలో సంచాలనాత్మకంగా మారిన డిజిటల్ అరెస్ట్ కేసును కేవలం ఐదురోజుల వ్యవధిలో చేధిం చడం చాలా గర్వంగా ఉందని ఎస్పీ అన్నారు.

**కేసు చేదించిన విధానం**

వరుసగా జరుగుతున్న డిజిటల్ అరెస్ట్ తరహా సైబర్ నేరాలను దృష్టిలో ఉంచుకొని చీరాల కేసును సవాలుగా తీసుకున్న బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ కేసు చేధించటంలో బాపట్ల ఐటి కోర్ సిఐ నాయబ్ రసూల్ మరియు ఆర్.ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలోని టెక్నికల్ బృందం ఇచ్చిన సమాచారం మేరకు చీరాల 1టౌన్ సిఐ నేతృత్వంలో ఒక బృందమును కర్ణాటక రాష్ట్రానికి పంపించడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నిధుల వివరాలు, లబ్ధిదారుల ఖాతాలు, టైమ్‌స్టాంప్‌లు లావాదేవీల ప్రవర్తన యొక్క వివరణాత్మక పరిశీలన చేశారు. దీంతోపాటు అనుమానితుల ఫోన్‌ల ఆధారంగా వారి కదలి కలను సీసీ కెమెరాల ద్వారా ఫాలో అయ్యారు. ఈ క్రమంలో పక్కగా నింధి తులు వారే అనే నిర్ధారణకు వచ్చిన తర్వాత పోలీసులు వారిని వెంటనే అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రెండు మొబైల్ ఫోన్లను, 2 లక్షల 50వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్పీ వెల్లడించారు. కేసు చేదనలో విశేష కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులను, సిబ్బందిని, ఐ.టి కోర్ బృందాన్ని, చీరాల పట్టణ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో చీరాల డిఎస్పి మహమ్మద్ మోయిన్, చీరాల వన్ టౌన్ సిఐ సూరేపల్లి సుబ్బారావు, బాపట్ల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కనిగిరి ట్రిపుల్ ఐటికి నిధులు కేటాయించాలి

మొదటి పేజీ తరువాయి

పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కనిగిరి వద్ద ఇప్పటికే 239 ఎకరాల భూమి సిద్ధంగా ఉందని, మొదటి దశలో కనీసం రూ.200 కోట్ల నిధులు కేటాయించి భవన నిర్మాణం ప్రారంభిస్తే విద్యార్థుల కష్టాలు తొలగిపోతాయన్నారు విద్యా రంగ అభివృద్ధి దిశగా ఈ అంశాలను ప్రాధాన్యంగా పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## మూడు రోజుల్లో జిల్లాకు సిబిజి ప్లాంట్ బృందం రాక

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం చేపట్టిన సిబిజి ప్లాంట్ కి ప్రకాశం జిల్లాలో 4,993 ఎకరాల భూమి ఎంపిక చేశామని కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో భూమి సేకరణ పూర్తయిందన్నారు. కంప్రెస్ట్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి భూమి సమస్య ఏమీ లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే నెడ్ క్యాప్, రిలయన్స్ సంస్థ సంయుక్తంగా ప్రకాశం జిల్లాలో సోలార్ పార్క్ నిర్మించనుందన్నారు. సోలార్ పార్క్ నిర్మాణానికి 90వేల ఎకరాలు అవసరమని ప్రభుత్వం నుంచి అధికారికంగా లేఖలు అందాయన్నారు. ఇందు కొరకు ప్రస్తుతం 55 వేల ఎకరాల భూమిని గుర్తించామని సిఎస్‌కి వివరించారు. మిగిలిన భూమి పరిశీలనలో ఉందన్నారు. మూడు రోజుల్లో ప్లాంట్‌కు సంబంధించిన ప్రత్యేక బృందం ప్రకాశం జిల్లాకు రానుందని, దస్త్రాలు సిద్ధం చేయాలని సిఎస్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, అనుబంధశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శిఖాకొల్లి గ్రానైట్ ఫ్యాక్టరీ నుండి వచ్చే వ్యర్థాలతో సంతనూతలపాడు మాదిగ పల్లెకి ముప్పు

### - కొమ్ము సుజన్ మాదిగ -



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన సంతనూతల పాడు గ్రామ ఎస్సీ మాదిగ పల్లెకి, ఆనుకొని ఉన్న శిఖాకొల్లి నరసింహస్వామి గ్రానైట్ ఫ్యాక్టరీ నుండి వచ్చే వ్యర్థాలు, శబ్ద కాలుష్యంతో ఫ్యాక్టరీకి ఆనుకొని ఉన్న, ఎస్సీ మాదిగ పల్లెకి ముప్పు వాటిల్లుతుందని, రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ ఆరోపించారు. శుక్రవారం సంతనూతలపాడు మండల పరిషత్ ఇన్చార్జి ఎంపీడీవో ప్రసాదుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సఫాయి మజ్దూర్ కాంగ్రెస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గద్దె త్యాగరాజు, డి.అప్పారావు, వంకాయలపాటి రమేష్, ఎం ఎస్ పి.ఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షులు తేళ్ల జయరాజ్, కత్తి శేషారావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

### తప్పులు లేని ఓటర్ జాబితాను తయారు చేయాలి

### జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రతి ఓటరు ఒక ఓటు మాత్రమే కలిగి ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని డిఆర్ఓ చాంబర్ నందు జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఎన్నికల అధికారులతో కలిసి జిల్లాలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ తప్పులు లేని ఓటరు జాబితా తయారీ, పోలింగ్ శాతం పెంచేందుకు తీసుకో వాల్సిన చర్యలు, 18–19 వయసుగల యువత ఓటు నమోదు వంటి అంశా లపై తమ సూచనలు, సలహాలు అందించాలని ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. రెండేసి ఓట్లు కలిగిన వారు వెంటనే ఒక ఓటును రద్దు చేసుకుని, మీరు నివాసం ఉన్న చోట మాత్రమే ఓటును కలిగి వుండాలని అయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఓటుకు ఆధార్ అనుసంధానం చేసుకోని వారు ఆధార్ అనుసంధానం చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఓట్లు నమోదు చేసుకోవాలని, అలాగే ఒంగోలు నగరం, జిల్లాలోని పట్టణాలల్లో డోర్ నెంబర్లు లేని యెడల డోర్ నెంబర్లు వేసేలా అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో ఒంగోలు, కనిగిరి ఆర్డీఓలు కళావతి, కేశవర్ధనరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఎస్. జాన్సన్, ఏ. కుమార్, ఎస్. వరకుమార్, ఎంవి సత్యనారాయణ, కె. రవీంద్రారెడ్డి జిల్లా ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు వైసీపీ దామరాజు క్రాంతికుమార్, జిల్లా ఎలక్షన్ సెల్ రిప్రజెంటేటివ్, టీడీపీ వెంకటరావు కాంగ్రెస్ పార్టీ ఎస్‌కె సైదా, ఎస్‌కె రసూల్, బీజేపీ గుర్రం సత్యం, సిపిఎం రఘురామ్, బిఎస్‌పి సుదర్శన్, జిల్లా ఎలక్షన్ సెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ

సూర్య ప్రతినిధి బాపట్ల



ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనటానికి జిల్లా పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు జిల్లా ఎస్పి బి.ఉమా మహేశ్వర్ బాపట్ల జిల్లా ప్రజలకు తెలియజేశారు. భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో బాపట్ల జిల్లాలోని కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లోని లోతట్టు ప్రదేశాలలో ముంపుకు గురయ్యే అవకాశం ఉన్నందున జిల్లాలోని పోలీస్ యంత్రాంగం అంతా సహాయ చర్యలకు సంసిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వాతావరణ శాఖ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించిన నేప థ్యంలో బాపట్ల జిల్లాలో రేపల్లె సబ్ డివిజన్ పరిధిలో ని కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె మండలాల్లోని లోతట్టు ప్రాంతాలు, చప్టాలు, బలహీనంగా ఉన్న బ్రిడ్జిలు, రోడ్ల పరిస్థితుల మీద ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటున్నామని తెలిపారు. దీనికోసం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి పర్యవేక్షణలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ సిబ్బంది స్థానిక పోలీస్ అధికారులతో, రెవిన్యూ విభాగం అధికారులతో, కృష్ణ బ్యారేజీ నిర్వాహకులతో, వాతావరణ శాఖ ప్రతినిధులతో అనుసంధానంగా పనిచేస్తూ ఎప్పటికప్పుడు సమాచా రాన్ని సేకరిస్తూ ఉన్నత అధికారులకు తెలియపర చడం, స్థానికంగా విధుల్లో ఉన్న సిబ్బందిని, అధికారులను అప్రమత్తం చేస్తూ ఉంటారని తెలిపారు. ఏదైనా సహాయం అవసరమైతే తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్ 112 (లేదా) 8333813228 నెంబర్‌కి గాని ఫోన్ చేసి సహాయం పొందాలని సూచించారు.



## ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రతిజ్ఞ

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ నెల 17 నుండి అక్టోబర్ 16 వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసం వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ అంగన్వాడి సూపర్వైజర్ బి జ్యోతిలక్ష్మి శుక్రవారం తెలిపారు. మండలంలోని చందోలు గ్రామంలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం అంగన్వాడి సూపర్వైజర్ బి.జ్యోతిలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించి అంగన్వాడీల చేత ప్రతిజ్ఞ చేయించారు. అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు, స్థూలకాయ నివారణ, చక్కెర, నూనె వినియోగం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన అంగన్వాడి స్టాల్‌ను అధికారులు సందర్శించారు. పురుషుల భాగస్వామ్యంతో పోషకాహార వంటల కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు అతహర్, కోటేశ్వరమ్మ, నజ్మా, రజియా, పద్మలత, షమీమ్ షాహిదా, రత్నకుమారి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## దొంతిరెడ్డి కోటిరత్నమ్మకి అన్నా నివాళి

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని 9వ వార్డుకు చెందిన దొంతిరెడ్డి కోటిరత్నమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు కోటిరత్నమ్మ పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడిన పదజాలం అభ్యంతరకరం



రేపల్లె, మేజర్‌న్యూస్: అసెంబ్లీలో బాలకృష్ణ మాట్లాడిన తీరు ఆయన మానసిక అస్థిరత్వానికి నిదర్శనం అని రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ అధికార ప్రతినిధి యార్లగడ్డ మదన్ మోహన్ విమర్శించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. వై.యస్ జగన్మోహన్ రెడ్డి గురించి ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ ఆయన అహంకారాన్ని అహంభావాన్ని అసెంబ్లీలో చూపించడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. ముఖ్యంగా అసెంబ్లీ ప్రొటోకాల్స్ కూడా పాటించకుండా అసెంబ్లీలో గుండిలిప్పి నెత్తిమీద కళ్ళజోడు పెట్టుకొని అధికారం ఉంది కదా మా బావ ముఖ్య మంత్రి మా అల్లుడు షాడో ముఖ్యమంత్రి అని ఈ రకంగా అహంకారకంగా మాట్లాడటాన్నీ మేము తీవ్రంగా ఖండిస్తున్నాము అన్నారు. మొదటి నుండి బాలకృష్ణకి చిరంజీవిని చూస్తే ఒక అసూయ చిరంజీవిపై ఆయనికి ఉన్న అసూయని అసెం బ్లీలో వాడు వీడు అని వెళ్లగక్కడం జరిగింద న్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రిని ఈ విధంగా మాట్లాడటం దాన్ని సభలో స్పీకర్ స్థానంలో ఉన్న వ్యక్తులు కూడా వెరీగుడ్ అనడాన్ని కూడా మనం ఆలోచించవలసిన అవసరం ఉందన్నారు.



## ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చర్యలు

కనిగిరి, మేజర్‌న్యూస్: నిషేధిత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని కిరాణా షాపులు, కూరగాయలు, పండ్ల దుకాణాలలో మున్సిపల్, సచివాలయ సిబ్బంది ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు వినియోగిస్తున్న, విక్రయిస్తున్న దుకాణదారులు, హొటల్ యజమానులకు జరిమానా విధించారు. తనిఖీలో 30 కేజీల ప్లాస్టిక్ కవర్లను స్వాధీన పరిచినట్లు తెలిపారు. ప్లాస్టిక్ బదులు గుడ్డ సంచులు, జనపనార సంచులు ఉపయోగించాలని అవగాహన కల్పించారు. దుకాణదారుడు ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని, లేనిచో షాపులు సీజ్ చేస్తామని హెచ్చరించారు. దుకాణాల నుంచి వెలువడిన చెత్తను తడి, పొడి, హానికారక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ శానిటరి సెక్రటరీలు పాల్గొన్నారు.




## రాజకీయ పార్టీ నాయకుల సమావేశం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు ఎలక్షన్ కమిషన్ మీటింగ్‌లో గిద్దలూరు ఎమ్మార్వో ఆఫీస్‌లో ఆల్ పార్టీ మీటింగ్‌లో బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్, మాజీ జిల్లా ఓబిసి మోర్చ కార్యవర్గ సభ్యులు వీర చక్రం, బీజేపీ నాయకులు పీరయ్య, టిడిపి, సిపిఎం, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ప్రతాప్ రెడ్డిని కలిసిన టిడిపి నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన వి.ప్రతాప్ రెడ్డిని శుక్రవారం మండల టిడిపి నాయకులు పలువురు కలిసి ఘనంగా సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రతిఒక్కరు సహకరించాలని అదేవిధంగా ప్రజలకు అధికారులకు అందుబాటులో ఉండి ప్రజాసమస్యల పరిష్కారానికి గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తానని ఎంపిడిఒ నాయకులతో అన్నారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ పథకం ఏపీఓ శ్రీనివాసనాయక్ ను కలిశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రతాప్ రెడ్డిని కలిసిన వారిలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, మండల పరిషత్ టిడిపి ఫ్లోర్ లీడర్ డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, యన్.సి. మాలకొండయ్య, సర్పంచ్ కామనబోయిన వెంకటస్వామి, మండల పిఏసీఎస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, బత్తుల వెంకటాద్రి, కోనంగి వెంకటకొండయ్య, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, మహబూబ్ బాషా, బొర్రాజు పెదనారాయణ, బి.వెంకటరామయ్య, సిహెచ్ భూషణం తదితరులు ఉన్నారు.



## వల్లూరమ్మ తల్లిని దర్శించుకున్న కాణిపాకం ఈవో పెంచల కిషోర్

టంగుటూరు, మేజర్‌న్యూస్: కాణిపాకం కార్య నిర్వాణాధికారి కే.పెంచల కిషోర్ ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం వల్లూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లూరమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం జరిగినది. వారికి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి మర్యాదలతో అమ్మవారి ప్రసాదం, చిత్రపటం అందజేయడం జరిగినది.

## మెడికల్ కాలేజ్ నిర్మాణంపై దృష్టి సారించండి



మార్కాపురం, మేజర్‌న్యూస్: వైసిపి ప్రభుత్వ హయాంలో పేదలకు ఉచిత వైద్యం అందించాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చొరవ చూపి మార్కాపురం నియోజకవర్గం రాయవరం గ్రామం నందు 80 శాతం పైగా నిర్మించిన మెడికల్ కళాశాలను స్థానిక కూటమి నాయకులు సందర్శించి, వైసీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలను తీవ్రంగా మోసగించారని, మెడికల్ కాలేజీ నిర్మాణం తుది దశలలోనే ఉందని కూటమి నాయకులు చేసిన వ్యాఖ్యలను వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పిపిపి విధానంతో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తే కార్పొరేట్ యాజమాన్యాలు పేదల రక్తాన్ని జలగల్లా పీక్కుతింటారని అన్నారు. కూటమి నాయకులు కమిషన్ల కోసం మెడికల్ కళాశాల ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేసి, పేదలకు ఉచిత వైద్యం అందనివ్వకుండా వైద్యమో! రామచంద్ర అనే విధంగా కూటమి నాయకులు చేస్తున్నారని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న ఒక్క శాతం పనులు కూడా చేపట్టలేదని ఎద్దేవా చేశారు.




## శనగలు రూ.10వేలకి కొనుగోలు చేయాలి

### - సంయుక్త కైసాన్ మోర్చా డిమాండ్

టంగుటూరు, మేజర్‌న్యూస్: శనగలు క్వింటా రూ.10 వేలకి కొనుగోలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో టంగుటూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేయటం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శనగలను ఇతర దేశాలు నుండి దిగుమతి చేసుకొని మన రైతుల వద్ద శనగలు కొనకుండా రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే రైతుల వద్ద 2సం.ల నుండి నిల్వ ఉన్న శనగలను క్వింటకు రూ.10వేల ధర ఇచ్చి కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదా క్వింటాకి రూ.3వేలు ప్రభుత్వమే చెల్లించి శనగ రైతులను ఆత్మ హత్యల నుండి కాపాడాలని కోరారు. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కారం చేయకపోతే వచ్చే నెల 6న కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు కె.వీరారెడ్డి, పి.కోటేశ్వరరావు, టీ.రాము, వి.మోజెస్, టీ.ప్రభాకర్, వి.సింగయ్య, ఎస్కె మీరాస్, ఎమ్.కాలేషా బేగ్, ఎన్.పేరయ్య, టీ.సుబ్బారావు, సుశీల, రమనమ్మ, ప్రసాద్ పాల్గొన్నారు.

## గౌస్‌బాషా ఇంట పెండ్లి మహోత్సవం


### - వరుడును ఆశీర్వదించిన టిడిపి అగ్రనేతలు



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండల టిడిపి ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ గౌస్ బాష కుమారుడు షేక్ ఇమ్రాన్ వివాహ మహోత్సవం శుక్రవారం విజయవాడలోని యమ్.జి రోడ్డులో ఏ1 కన్వెన్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది. వివాహ మహోత్సవ వేడుకలలో టిడిపి నేతలు పాల్గొని నూతన వరుడుకు వివాహ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ వేడుకలో మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు సయ్యద్ అమీర్‌బాబు, ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ త్రోవగుంట అహమ్మద్ ఉస్మాన్, తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు, మండల మైనారిటీ సెల్ నాయకుడు షేక్ రసూల్ పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్ల అలంకారంలో
# కనువిందు చేసిన శ్రీ వాసవి అమ్మవారు

శ్రీ మహాలక్ష్మి అలంకరణతో శోభిల్లిన అమ్మవారు
మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు ఆధ్వర్యంలో కరెన్సీ నోట్ల అలంకరణ
అష్టలక్ష్మీతో కొలువైన అమ్మవారు.
అమ్మవారిని తిలకించేందుకు తరలి వచ్చిన మహిళా భక్తులు.



చీమకుర్తి, మేజర్‌న్యూస్:దసరా దేవి నవరాత్రులు సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో అమ్మవారి విశేష పూజా కార్యక్రమాలు అయిదవ రోజు నిత్య పూజలు అలంకారాలతో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.శు క్రవారం అమ్మవారు శ్రీమహాలక్ష్మీ తల్లిగా భక్తులకు దర్శన మిచ్చారు. దేవి శరన్నవరాత్రులు సందర్భంగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు క్షేత్రంలో కొలువై ఉన్న సకల దేవతలకు విశేష పూజలు నిర్వహించారు. 5,00,000 నోట్లతో అలంకరించిన శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవిని, పార్వతి దేవి అమ్మవారిని శిద్దా రాఘవరావు దంపతులు విశేష పూజలు నిర్వహించి అమ్మ వారి ఆశీస్సులు అందుకున్నారు. దసరా శరన్నవరాత్రులు సందర్భంగా శ్రీ హరిహర క్షేత్రం విద్యుత్ దీపాలతో,వివిధ పుష్పాలతో అలంకరించారు. శనివారం అమ్మవారు శ్రీ లలిత దేవి అలంకరణతో భక్తులకు దర్శన భాగ్యంతో పాటుగా అష్టోత్తర శత వస్త్ర అలంకరణతో భక్తులకు ఆశీస్సులు అందిస్తారని శ్రీమతి శిద్దా రాఘవరావు దంప తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో శిద్దా పాండు రంగా రావు దంపతులు,శిద్దా సుధాకర్ దంపతులు,శిద్దా సాయి బాబా దంపతులు,కొణిజేటి సువర్ణ, గాదం శెట్టి లక్ష్మి, చలువాది మాధవి,కూరపాటి ధనలక్ష్మి, దాట్ల సువర్చల, ఏ.అరుణ,మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కుందేరు సమస్య పై అసెంబ్లీలో ప్రస్తావించిన చీరాల ఎమ్మెల్యే



చీరాల మేజర్‌న్యూస్: చీరాల ఎమ్మెల్యే మాల కొండయ్య ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాలలో నియోజకవర్గంలోని ప్రధానమైన సమస్య గా ఉన్నటువంటి కుందేరు ప్రక్షాళన పై ప్రస్తావించారు. తద్వారా కుందేరు సమస్యను ప్రభుత్వానికి విన్నవించారు. జిల్లాలోని బాపట్లలో మొదలై చీరాల, పర్చూరు నియోజకవర్గలలో 25 కిలోమీటర్ల మేర అనుసంధానంగా ప్రవహిస్తున్నటువంటి కుందేరు స్థానికంగా ఉన్న ప్రజలకు గతంలో భారీ వర్షాలు వరదల నుంచి కాపాడినప్పటికీ, ప్రస్తుతం మాత్రం వ్యర్థాలు, గుర్రపు డెక్క,చెత్తాచెదారులతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతూ రోగాలకు నిలయంగా మారిందాని సభపతి దృష్టికి తీసుకెళ్లారు. ఇదే క్రమంలో కుందేరు వాగు ఆక్రమణలకు గురవుతున్న క్రమంలో పంచాయతీరాజ్ శాఖ 2011సంవత్సరంలో సమస్యను పరిష్కరించే క్రమంలో స్థానికంగా ఉన్న పంచా యతీ కార్యదర్శులకు అన్యాక్రాంతం గురికాకుండా కాపాడే హక్కులను కల్పిస్తూ ప్రత్యేక అధికా రాలు ఇచ్చిందన్నారు. ఇదే క్రమంలో నాటి కృష్ణడెల్టా చీఫ్ ఇంజనీర్ అధి కారులు నాడు కుందేలు అభివృద్ధికి 19 మీటర్ల మీద వెడల్పుతో అభివృద్ధి చేసుకోవచ్చని మిగిలిన భూములను ప్రభుత్వ అవసరాలకు వాడుకోవచ్చు అంటూ నివేదిక ఇచ్చిన విషయాన్ని సభ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపధ్యం లో డిపిఆర్‌ఓ దశలో నిలిచిపోయిన కుందేరు ప్రక్షాళన ప్రక్రియకు తిరిగి శ్రీకారం చుట్టినట్లయితే, కుందేలు వాగు సమస్య పరిష్కారంతోపాటుగా ప్రస్తుత ప్రజా ప్రయోజనాలకు వినియోగించుకునే ఆస్కారం ఉందన్నారు.

# మంత్రి అచ్చెన్నతో ఎమ్మెల్యే ఏలూరి భేటి



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యంగా నల్ల బర్లీ పొగాకు రైతుల ఇబ్బందులు, వారికి సరైన ధర కల్పించడం, మార్కెట్‌లో అనిశ్చిత, వాతా వరణం, ప్రభుత్వ కొనుగోలు విధానంపై చర్చించారు. నల్ల బర్లీ పొగాకు రైతులు పెద్ద ఎత్తున తమ పంటను విక్రయించడానికి ప్రయత్నిస్తున్నా, ఇంకా మిగిలిన మొత్తం పంటను త్వరితగతిన కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. .ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన కొనుగోళ్లు రైతులకు కొంత భరోసా కల్పించి నప్పటికీ, ఇంకా మిగిలి ఉన్న బర్లీ పంటను పూర్తిగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పొగాకు రైతులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే ఏలూరి కోరారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ఈ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని చెప్పారు. పంటకు సరైన ధర, కొనుగోలు సదుపాయం కల్పించడంలో లోపాలు రాకుండా చూడాలని కోరారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, మరింత వేగంగా చర్యలు తీసుకున్నందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులు వద్ద ఉన్న నల్లబర్లీ పొగాకు కొనుగోలు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. కొనుగోలు ప్రక్రియ వేగవంతం అయితేనే రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపడాలి: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు సంబంధించి కేటాయించిన రుణాల లక్ష్యాలను కచ్చితంగా సాధించడంతో పాటు జిల్లాలో ఉపాధి కల్పన యూనిట్స్ ఏర్పాటును ప్రోత్సహిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా జిల్లా అధికారులు, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. శుక్రవారం సాయం త్రం కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ రాజాబాబు అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో మొదటి త్రైమాసికంలో జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలు రకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతి ని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు సంబంధించి కేటాయించిన రుణాల లక్ష్యాలను బ్యాంకర్లు పూర్తిగా ఖచ్చితంగా సాధించాలన్నారు. ఈ సమావేశంలో లీడ్ జిల్లా మేనేజర్ రమేష్, డిఆర్డిఎ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు నారాయణ, శ్రీహరి, వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్లు శ్రీనివాసులు, రవి కుమార్, శ్రీనివాసరావు, ఎస్.సి కార్పోరేషన్ ఈడి అర్జున్ నాయక్, సిపిడిసిఎల్ ఎస్ఈ వెంకటేశ్వర్‌రావు, జిల్లా హార్టికల్చర్ అధికారి గోపి చంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, అన్ని జిల్లా బ్యాంకు కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## త్రిశక్తి పీఠంలో మహాలక్ష్మిదేవిగా పూజలు అందుకున్న అమ్మవారు



పంగులూరు, మేజర్ న్యూస్: మండలం లోని రేణింగవరం లో వేంచేసి ఉన్న త్రిశక్తి పీఠంలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం మహాలక్ష్మి అమ్మవారి అవతారంలో భక్తులకు దర్శనమి చ్చారు. 100, 500 రూపాయల నోట్లతో అమ్మవారిని ప్రత్యేకంగా కరెన్సీ నోట్లతో అలంకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యం లో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతినిత్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమార్చన నిర్వహిస్తు న్నారు. వందలాదిమంది భక్తులు అమ్మ వారిని దర్శించి పూజలు నిర్వహిస్తున్నారు. నాయకులు బొరెడ్డి ఓబులరెడ్డి, దేవస్థాన ధర్మకర్త ఇరిగెల అచ్చిరెడ్డి , శీలం ప్రసాద్ రెడ్డి, శివరాత్రి వెంకటస్వామి, అంబటి రామకృష్ణారెడ్డి ,కూణం సుబ్బారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు శరన్నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. పూజ అనంతరం ప్రసాదాలు వినియోగం చేస్తున్నారు.

## 'ప్రధాన మంత్రి విక్షిత్ భారత్ రోజ్‌గార్ యోజన' పథకంపై అవగాహన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రధాన మంత్రి విక్షిత్ భారత్ రోజా గార్ యోజన పథకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.వివిధ సంస్థల ఉద్యోగులు, యజమానుల ప్రయోజనం కోసం ఒంగోలు జిల్లా కార్యాలయం, ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ వారు, కొత్తగా ప్రారంభించిన ప్రధాన మంత్రి విక్షిత్ భారత్ రోజా గార్ యోజన పథకంపై అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఒంగోలు అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ పి.గోపాల్‌సింగ్ అధ్యక్షత వహించి పథకం ముఖ్య అంశాలు ప్రయోజనాలను వివరించారు. రీజనల్ పిఎఫ్ కమీషనర్ -1 ప్రభు దత్తా ప్రుష్టి మాట్లాడుతూ కొత్త ఉద్యోగులను నియమించుకోవడానికి ఆర్థిక ప్రయోజనాలను అందించడం ద్వారా కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించడానికి యజమానులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం కింద, భారత ప్రభుత్వం కొత్త ఉద్యోగులకు, యజమానులకు ప్రయోజనాలను నిర్దిష్ట కాలానికి చెల్లిస్తుంది, తద్వారా యజమానులపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది మరియు రంగాలలో ఉద్యోగ సృష్టిని ప్రోత్సహిస్తుంది. ఈ పథకం 1, ఆగష్టు, 2025 నుండి 31, జూలై, వరకు అమలులో ఉంటుంది. ఈ సమావేశంలో జిల్లా ప్రావిడెంట్ ఫండ్ ఇన్స్పెక్టర్లు పఠాన్ ఇలియాస్, పి.వెంకన్నబాబు, సిబ్బంది సమంత గారం, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 4వ రోజు 'నవదుర్గ వైభవం'పై పొన్నూరు ప్రసంగం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అసురశక్తుల సంహారం కోసమే ఆదిపరాశక్తి నవదుర్గాలుగా ఆవిర్భవించిందని ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. శ్రీశైల పుణ్యక్షేత్రంలో జరుగుతున్న జరుగుతున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో 4వ రోజు నవదుర్గ వైభవం పై పొన్నూరు వేంకట శ్రీనివాసులు ప్రసంగిం చారు. శాక్తేయ సంప్రదాయంలో అమ్మవారిని నవదు ర్గలుగా ఆరాధిస్తారని అన్నారు. అమ్మవారు శైలపుత్రిగా, బ్రహ్మచారిగా, చంద్రఘంటగా, కూష్మాండగా, కాత్యా యనీ, కాళరాత్రిగా, స్కందమాతగా, మహాగౌరిగా, సిద్ధి దాయినిగా ప్రదర్శం చిన మహిమలను తెలియజేశారు. 10వరోజు రమా వాణీసేవిత రాజరాజేశ్వరిగా, 11వ రోజు శుద్ధదశమి సందర్భంగా శ్రీశైల భ్రమరాంబిక నిజరూపాలంకరణలో దర్శనమిస్తుందని అన్నారు. శ్రీశైలం దేవస్థానం అధికారి శ్రీలక్ష్మి ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులును స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి ప్రశంసాపత్రాన్ని అందచేశారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో భారీ వర్షాలు కురిచే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు సూచించారు. నదులు, వాగులు, వంకలు, చెరువుల వద్ద పికెట్లను ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ అధికారులను సూచించారు. జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున జిల్లా పోలీసు శాఖ ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధమైం దని, ప్రత్యేక బలగాలతో బృందాలను ఏర్పాటు చేసి, ఏ ఆపద వచ్చినా తక్షణ సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. నదులు, వాగులు, వంకల పరివాహక ప్రాంతాల్లో ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన ప్రాంతాల్లో సహాయక శిబిరాలు, పునరావాస కేంద్రాలు గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. సముద్ర తీరం వెంబడి నివసిస్తున్న ప్రజలు పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు సూచించిన విధంగా ఆయా ప్రాంతాలను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు లేక తుఫాన్ షెల్టర్‌కు వెళ్ళాలని సూచించారు. ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి, సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వాగులు వంకలు నిండిన గ్రామాలలో సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం కొరకు డయల్ 112కి, పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 లేదా సంబంధిత స్థానిక పోలీసు అధికారులకు సమాచారమివ్వాలని ఎస్పీ కోరారు.

# ఏపీ ఎన్జీవోస్ రేపల్లె యూనిట్ ఎన్నికల నోటిఫికేషన్



రేపల్లె, మేజర్‌న్యూస్: ఏపీ ఎన్జీజివో అసోసియేషన్ రేపల్లె తాలూకా యూనిట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారని ఏపిఎన్జీ జిఓస్ అసోసియేషన్ తాలూకా యూనిట్ రేపల్లె ఎన్నికల అధికారి ఏపీ ఎన్జీ జీవోస్ అసోసియేషన్ బాపట్ల జిల్లా అడ్ హాక్ కమిటీ కోశాధికారి డి. నాగేశ్వరరావు, ఏపీ ఎన్జీ జివో అసోసియేషన్ రేపల్లె తాలూకా ఏమిటి అధ్యక్షులు కే. అంకమ్మరావు లు తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ తాలూకా యూనిట్ లో మొత్తం 13 పదవులకు ఎన్ని కలు నోటిఫికేషన్ గురువారం విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నికలలో అధ్యక్షులు – 1, సహాధ్యక్షులు -1 ఉపాధ్యక్షులు -3, ఉపా ధ్యక్షులు (మహిళ) -1, కార్యదర్శి-1, సంయుక్త కార్య దర్శులు -4, సంయుక్త కార్యదర్శి (మహిళా)- 1, కోశాధికారి -1 పదవులకు ఎన్నికలు జరుగుతాయన్నారు. షెడ్యూల్ ప్రకారం ఓటర్స్ జాబితాను రేపల్లె మండలం పరిషత్ కార్యాలయ సమావేశపు మందిరం నందు ప్రదర్శించడం జరిగిందని తెలి పారు. ఇంకా ఎవరైన ఓటర్స్ ఉం టే ఎన్నికలాధికారికిరూ. 300లు సబ్స్క్రిప్షన్ చెల్లించి సభ్యత్వం పొందవచ్చునని ఆయన చెప్పారు. సబ్స్క్రిప్షన్ రూ. 300లను 9441441274 మొబైల్ నెంబర్ కు ఫోన్ పే ద్వారా చెల్లించవచ్చునన్నారు. ఉద్యోగి పేరు, హోదా డిపార్టుమెంటు, ఎంప్లాయి ఐడి లేదా సిఎస్ ఎం ఎస్ ఐడి మొబైల్ నంబర్ తెలియజేయా లన్నా రు. అక్టోబర్ 6వ తేది రసీద్ అందజేయడం జరుగు తుందన్నారు. అనంతరం అభ్యతరాలు, చేర్పులు, మార్పులుపరిశీలించిన దరిమిలా ఫైనల్ ఓటరు జాబితాను అక్టోబర్ 6వ తేది సాయంత్రం ప్రదర్శిస్తా మన్నారు. పై తెలిపిన పదవులకు అక్టోబర్ 9న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నామినేషన్ స్వీకరించటం జరుగుతు ందన్నారు నామినేషన్ దాకలు చేయవలసిన వారు 300 రూపాయలు ఫీజు చెల్లించవలసి ఉందన్నారు. అదే రోజు సాయంత్రం పరిశీలన జరుగుతుందని అక్టోబర్ 10న మధ్యా హ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల లోపు అభ్యంతరాలు ఉంటాయన్నారు. దరిమెల అభ్యర్థుల జాబితాను ప్రకటించడం జరుగుతుందన్నారు అక్టోబర్ 16వ తేదీన మండల పరిషత్ సమావేశాలు నందు ఎన్నికలు నిర్వహించిన అనంతరం ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలి పారు. ఈ ఎన్నికలకు చెరుకుపల్లి యూనిటీ అధ్యక్షు లు కే సాంబశివరావు సహాయ ఎన్నికల అధికారిగా బాపట్ల జిల్లా అడ్హా కమిటీ మెంబర్ బి రాజేష్ ఎన్నికల పరిశీలకులిగా వ్యవహరిస్తారని తెలిపారు.



## అంగన్వాడీ కేంద్రాలు బలోపేతానికి నడుం బిగించండి: ఐసిడిఎస్ జిల్లా పిడి సువర్ణ

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కేంద్రాలు బలోపేతానికి సిబ్బంది మరింతగా నడుం బిగించాలని జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సువర్ణ పేర్కొన్నారు. సంతనూతలపాడు మండలం రుద్రవరం మూడవ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం జరిగిన సెక్టార్ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ప్రసంగించారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం అందించే అన్నిటిని చిన్నారులు,తల్లులు, గర్భవతులకు అందిన ప్రత్యేక చర్యలు గైకొనాలన్నారు. గర్భవతులకు తగు జాగ్రత్తలపై పిడి సువర్ణ వివరించారు. కార్యక్రమంలో సిడిపిఓ ఇవాంజిలిన్, సూపర్వైజర్ డి.సావిత్రి, అంగన్‌వాడి కార్యకర్తలు, తల్లులు, గర్భవతులు, చిన్నారులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ 20 నుండి 28 వార్డులకు పెంపు

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో ప్రస్తుతం 20 వార్డులు ఉండగా వాటిని 28 వార్డులకు పెంచుతూ కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 29 నుండి అక్టోబర్ 14 లోపు 20 వార్డులను 28 వార్డులుగా విభజించి హద్దులు ఏర్పాటు ప్రక్రియ పూర్తి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్దేశించిన షెడ్యూల్, రూల్స్‌కు లోబడి కనిగిరి పురపాలక సంఘం నందు 28 వార్డులకు సంభందించి డీలిమిటేషన్ ఆఫ్ వార్డ్స్ ప్రక్రియ ప్రారంభించినట్లు మున్సిపల్ కమీషనర్ పి.కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. వార్డుల విభజనకు సంభందించి శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో సంభందిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషక మాసోత్సవాలు



కొల్లూరు, మేజర్‌న్యూస్:శు క్రవారం స్థానిక గౌడు పాలెం అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ రజని ఆదేశాల మేరకు అంగన్వాడీ కార్యకర్తలు పోషక మాసోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సమావే శంలో అంగన్వాడీలు మాట్లాడుతూ పోషక మాసోత్సవాలు జరుపుకో వడం వల్ల చాలామంది తల్లిదండ్రులు ఆహార అలవా ట్లను మార్చుకుని మంచి ఆరోగ్యంగా గల బిడ్డలకు జన్మనిస్తార న్నారు. గర్భవతులు సమ తుల్య ఆహారం తీసుకోవాలని బిడ్డలకు ఆరు నెలలు దాకా తల్లిపాలు ఇవ్వాలన్నారు. ఆరు నెలలు దాటిన తర్వాత తల్లిపాలతోపాటు అనుబంధ ఆహారాన్ని పిల్లలకు అలవాటు చేయాలన్నారు. గర్భవతులు మాంసపుకృతులు విటమిన్లు ఉన్న ఆకుకూర లను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలకు ప్రసూతి పరీక్షలు, మహిళలు, కౌమార దశలో ఉన్న బాలికల రుతు క్రమము మరియు పౌష్టికాహార పదార్థాలపై అవగాహన కల్పిం చారు. అనంతరం పురుషులు వంట కాలను తయారు చేసే విధానంపై అంగన్వాడి కార్య కర్తలు అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలకు పురు షులు సహకరించాలని తెలిపారు. కార్యక్ర మంలో అంగన్వాడి కార్యకర్తలు ఆదిలక్ష్మి, నీరజ, వనజ, రాజ్యలక్ష్మి, మాలతి, విజయలక్ష్మి, నగరా జకుమారి, శ్రీలత, శ్రీదేవి ,మాధవి, సత్యవతి, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.



## వలివేరు ఎడ్లపల్లిలో పోషక మాసోత్సవాలు

చుండూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: చుండూరు మండల పరిధిలోని వలివేరు,యడ్లపల్లి,పెనుగుదురుపాడు అంగన్వాడి కేంద్రాల్లో సూపర్వైజర్ శకుంతల ఆదేశాలతో అంగన్వాడీ కార్యకర్తలు పోషక మాసోత్సవ వేడుక లను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ గర్భవతులకు పౌష్టికాహార విలువలపై అవగాహన సదస్సులు నిర్వహించారు.గర్భం దాల్చిన అప్పటి నుండి మహిళలు కు పురుషులు తోడుగా ఉండాలన్నారు.గర్భవతులు ఆకుకూరలు మాంసకృతులు ఉన్న ఆహారాన్ని ఎక్కువగా వాడుకోవాలన్నారు.పిల్లలకు తల్లిపాలు ఆరు నెలల వరకు అందించాలన్నారు.ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుసం ధానమైన పోషకాహారం ను తేలికగా జీర్ణం అయ్యే విధంగా అందించాల న్నారు.చిరుధాన్యాలతో తయారైన ఆహార పదార్థాలను అందించాల న్నారు.అనంతరం పురుషులు తల్లులతో కలసి అంగన్వాడి సిబ్బంది పోషకా హారం పై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సుజాత,రత్నకుమారి,సత్యవతి ,దేనకుమారి,అరుణ,సునీత, సుభాషిని,చెంచులక్ష్మి,తిరుపతమ్మ, అక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గర్భవతులు సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలి

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: గర్భవతులు సమతుల్య ఆహారాన్నీ తీసుకోవాలని అంగన్వాడి కార్యక ర్తలు తెలిపారు.గురువారం మోపరు సెక్టార్ సూపర్వైజర్ విజయలక్ష్మి ఆదేశాలతో ప్యాపర్రు,ఇంటూరు అంగన్వాడీ కేంద్రాలలో పోషక మాసత్సవాలను అంగన్వాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గర్భవతులకు తల్లులకు పోషక పదార్థాలపై అవగాహన కల్పించారు. గర్భం దాల్చిన వెంటనే స్త్రీలు వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.వైద్య సలహాలు తీసుకుంటూ అంగన్వాడి కేంద్రాలలో తమ పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు.ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పోషక పదార్థాలైన పాలు,గుడ్లు, ఖర్జూరం, చెక్కి,కందిపప్పు తదితర వస్తువులను గర్భవతులు వాడుకో వాలన్నారు.తల్లిపాలు 6 నెలల వరకు అందిస్తే బిడ్డకు మంచిది అన్నారు.ఆరవ నెల తర్వాత పిల్లలకు అనుసంధన పోషకాహారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగి ఉండే వంటకాలు తయారు చేసే విధానంపై గర్భవతులకు తల్లులకు వివరిం చారు.కార్యక్రమంలో జ్యోతి, భాగ్యలక్ష్మి, సుజాత,శోభ, మెరిగ్రేట్, కమలమ్మ,గర్భవతులు,తల్లులు పాల్గొన్నారు.

## హెల్ప్ స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం




బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఇచ్చిన ప్రణాళిక ప్రకారం హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన కొరకు మదకద్రవ్యాల నిర్మూలన కొరకు హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో స్వచ్ఛంద సంస్థలో చాలా క్రియాశీలక పాత్ర వహిస్తున్నాయని బాపట్ల జిల్లా లప్రసి, ఎయిడ్స్, టీవీ నివారణ అధికారి డాక్టర్ వి సోమలా నాయక్ పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయి వరకు ప్రతి ఒక్కరికి ఈ సేవలు వీటి పైన అవగాహన కలిగించాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని వైద్య ఆరోగ్యశాఖ, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రభుత్వ ఇతర సంస్థలతో సమన్వయం చేసుకొని ఈ వ్యాధిని సమూలంగా నిర్మూలించుటకు అందరు సమన్వయంతో పని చేద్దామని జిల్లాకు మంచి గుర్తింపు తీసుకొద్దాం అని మీ అందరికీ ఎప్పుడు అందుబాటులో ఉండి తమ వంతు సహాయ సహకారాలు మీకు అందిస్తానన్నారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ గత మూడు దశాబ్దాలపైగా మానవ అక్రమ రవాణా, బాలల హక్కుల పరిరక్షణ కోసం చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబి నియంత్రణ అధికారి డాక్టర్ వి.సోమల నాయక్ వివరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఎక్స్పర్ట్ దిషా శశిధర్ రెడ్డి, బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం క్లస్టర్ ప్రోగ్రాం ఆఫీసర్ సయ్యద్ జానీ బాషా, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, పల్నాడు జిల్లాల క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ కిరణ్ కుమార్, చైతన్య హెల్ప్ టిబి ప్రోగ్రామ్ మేనేజర్ టి.దుర్గా సురేంద్ర పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు చౌక దుకాణాల ద్వారా అందించాలి



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: నిత్యావసర సరుకుల న్నింటినీ చౌక దుకాణాల ద్వారా ప్రజలకు అందించాలని కోరు తూ మండలంలోని పేర్నమిట్ట పరిధిలోని పీర్లమాన్యం 39 వ వార్డు సచివాలయ అధికారికి ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ముందుగా ఐద్వా ఆధ్వర్యంలో పీర్లమాన్యంలో సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా ఐద్వా మండల అధ్యక్షురాలు బంకా పద్మ మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. వ్యవసాయంలో గిట్టుబాటు ధర లభించక రైతులు ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు అందుబాటులో లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. మన రాష్ట్రంలో కూడా కేరళ రాష్ట్ర ప్రభుత్వం తరహాలో 14 రకాల నిత్యావసర సరుకులను చౌక దుకా ణాల ద్వారా ప్రజలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు షేక్ మస్తాన్‌బీ, షేక్ నాగూర్ బీ, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా డిఏపి వాడాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: రైతులు వరి పంట పై రెండు మూడోదఫాల్లో నానో యూరియా నానో డీఏపీలను వాడాలని మండల వ్యవసాయ అధికారి మహేష్ బాబు సూచించారు. శుక్రవారం రాజు కాల్వ గ్రామంలో వ్యవసాయ శాఖ వారు నానో ఎరువుల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఏ ఓ మాట్లాడుతూ రైతులు వరి పంట పై రెండు మూడోదఫాల్లో నానో యూరియా నానో డీఏపీలను వాడాలని ఎకరానికి అర లీటరు వాడాలని తెలిపారు.అనంతరం గ్రామంలో యూరియా పంపిణీ చేశారు. మండలంలో ఉన్న పలు గ్రామాల్లో ప్రస్తుత వరి పరిస్థితుల పైన వరిలో ముడత పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నందున రైతులందరూ తప్పనిసరిగా క్లోరో 50 ఈసీ 2.5 ఏం ఎల్ కి లీటర్ కి లేదా నోవల్యూరాన్ 200 ఏం ఎల్ మందులను స్ప్రే చేసుకోవాలని సూచించారు.పురుగు ఉధృతను బట్టి ప్రతి పురుగుమందులో కూడా వేప నూనె ను జత చేసుకొని వాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ సతీష్ రైతులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఎంపీడీవోగా సత్యం బాధ్యతల స్వీకరణ





కొమరోలు, మేజర్‌న్యూస్: కొమరోలు ఎంపీడీవోగా ఎస్.సత్యం శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గత కొన్ని నెలలుగా ఇంచార్జ్ ఎంపీడీవోలతో ఉన్న కొమరోలు మండలానికి ఇటీవల జరిగిన బదిలీలలో కలెక్టర్ ఎంపీడీవోగా తనకు ఉత్తర్వులు జారీ చేసి నట్లు ఎంపీడీవో తెలియ జేశారు. బాపట్ల జిల్లా తాళ్లూరులో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా ఉన్నటువంటి తనను ప్రభుత్వం ఎంపీడీవో గా ప్రమోషన్ కల్పించి కొమరోలుకు ఏర్పాటు చేశార న్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో ఎస్.సత్యంకు, ఇన్చార్జి ఎంపీడీవో జె.సిహెచ్ చెన్నారావు బాధ్యతలు అప్పగించారు. అనంతరం స్థానిక కొమరోలు గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య, మిగిలిన పంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది కొత్త ఎంపీడీవోను గౌరవంగా స్వాగతించి, సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎస్.సత్యం మాట్లాడుతూ మం డలంలోని ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ స్థానిక సిబ్బంది తో ప్రభుత్వ కార్యక్రమా లను చక్కగా అమలు చేయడానికి, సంక్షేమ కార్యక్ర మాలను అర్హులైన అందరికీ, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది సహకా రంతో అందజేయడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. అనంతరం స్థానిక పంచా యతీ కార్యదర్శులు, సిబ్బందితో సమావేశం ఏర్పా టు చేసుకొని ఇబ్బంది అందరూ కూడా గతం లో పై అధికారులకు ఏ విధంగా సహకరించారో తనకు అదే విధంగా సహకరించాలని,అలాగే పై అధికా రులు చెప్పిన పనులను ఎప్పటి కప్పు డు జిల్లా ప్రగతిలో కొమరోలు వెనక పడకుండా ఉం డేలా చూసు కుం టూ, సచివాలయ సిబ్బంది ద్వారా ప్రజలకు పూర్తి స్థాయి సేవలందిస్తూ, ముందంజలో నడిపించే దానికి అందరం కలిసి బాధ్యతగా పనిచే ద్దామని తెలియజే శారు. ప్రాముఖ్యం గా పంచాయతీలలో త్రాగునీరు పారిశుద్ధ్యం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారం తనకు, డిప్యూ టీ ఎంపీడీవోకు అంది స్తూ ఉండాలని, అలాగే ఏదై నా సమస్య ఉన్నట్ల యితే తమ దృష్టికి తీసుకువస్తే స్థానిక ప్రజాప్రతి నిధులు,డిప్యూటీ ఎంపీడీవోతో కలిసి చర్చించుకుని సమస్యలు లేకుండా చూసేదానికి ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ సహాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, జూనియర్ సహాయకులు చంద్రశేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.



## వసతులు కల్పించి సమస్యలు పరిష్కరించాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: తమ కాలనీలో వసతులు కల్పించి సమస్యలను పరిష్కరించాలని బాపట్ల పురపాలక సంఘ కార్యాలయాన్ని శుక్రవారం పట్టణంలో ప్యాడిసిన్ పేట పిఎంఏవై ఎన్టీఆర్ కాలనీ వాసులు ముట్టడించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీని ఏర్పాటు చేసిన మొదటి నుంచి ఇప్పటివరకు ఎటువంటి వసతులు అధికారులు కల్పించలేదని ఆరోపించారు. ముఖ్యంగా సరైన వసతులు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. స్థలాలు ఇచ్చిన నాటినుండి ఇప్పటివరకు అధికారులు గృహాలు నిర్మించాలని ఇబ్బందులకు గురిచేసి నివాసాల యజమానులను అప్పులుపాలు చేసినారంటూ అధికారుల తీరుపై మండిపడ్డారు. అప్పులు చేసి కాలనీలలో ఇళ్లు నిర్మానాలు చేసుకున్నప్పోటికి అధికారులు పట్టించుకోకపోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. అనంతరం కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.



## మహిళ సశక్తీకరణే సమాజ అభివృద్ధికి బాట

**- ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్**

పామూరు, మేజర్‌న్యూస్: మహిళ సశక్తీకరణే సమాజ అభివృద్ధికి బాట అని కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని యర్రచేలు ప్రాంతంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించిన స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు ఇర్రి కోటిరెడ్డి, టిడిపి నాయకుడు గల్లా చెన్నయ్య, నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కొండిశెట్టి రమణయ్య, 16వ వార్డు పంచాయతీ పాలకవర్గ సభ్యుడు షేక్ నాయబ్ రసూల్, పట్టణ టిడిపి మైనార్టీ అధ్యక్షుడు మోబిన్ మోలాలి, మండల టిడిపి ఎస్సీ సెల్ నాయకుడు శేషం మోషే తదితరులు పాల్గొన్నారు.

## బాలయ్య బాబును విమర్శించే స్థాయి జూపూడికి లేదు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ గుమ్మం తొక్కే వారు కూడా నాయకులను విమర్శించడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర నాటకారంగా డైరెక్టర్, బాపట్ల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మందపాటి ఆంధ్రయ అన్నారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హిందుపురం ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణను విమర్శిస్తే ఇక్కడ ఏవరూ చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. అసలు బాల య్య బాబును వైసీపీ నాయకులు చాలా నేర్చకోవాల్సిన అవసరం ఉంద న్నారు. ఆనాడు నిండు సభలో బాలయ్య తోబుట్టును గురుంచి జగన్మోహన్ రెడ్డి సమక్ష్యంలో వైసీసీ నాయకులు చేసిన వాఖ్యలు గుర్తుకు రాలేదని అని ప్రశ్నించారు. వైసీసీ నాయకులు నోరు అదుపులోకి పెట్టుకోని మాట్లాడాలని హెచ్చరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీని మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీడీఓలు**

దర్శి, మేజర్‌న్యూస్: నూతన నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోలు గ్రామాల్లో పర్యటించిప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి కృషి చేయాలని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు. ఉద్యోగ బాధ్యతలు చేపట్టినదర్శి, తాళ్లూరు మండలాల ఎంపీడీఓలు పి.కల్పన, పి.అజిత, దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీని దర్శి ప్రభుత్వ వైద్యశాల నందు మర్యాద పూర్వకంగా కలిశారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని ఎండిఓలను డాక్టర్ లక్ష్మీ కోరారు. వారం వారం జరిగే ప్రజా దర్బార్‌లో వచ్చే సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆమె కోరారు. అనంతరం డాక్టర్ లక్ష్మిని ఎంపీడీవోలు ఘనంగా సన్మానించారు.

## జగన్‌పై ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యలు దుర్మార్గం: జంకె



మార్కాపురం, మేజర్‌న్యూస్: అసెంబ్లీ వేదికగా మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డిపై ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గమని ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్ సీపీ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే జంకె ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో లేని మాజీ సీఎం వైయస్ జగన్‌ని ఉద్దేశించి అమర్యాదకరంగా మాట్లాడటం సిగ్గుచేటని ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. వైయస్ జగన్ గారి గురించి మాట్లాడే నైతిక హక్కు బాలకృష్ణకి లేదన్నారు. చిరంజీవి లేదా చంద్రబాబుతో విభేదాలు ఉంటే వాళ్ళతోనే బాలకృష్ణ తేల్చుకోవాలి అంతే తప్ప వైయస్ జగన్ గురించి నోటికొచ్చినట్లు మాట్లాడటం సరికాదని మండిపడ్డారు. అసెంబ్లీలో సభ్యసమాజం తల దించుకునేలా ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడారని, సభా మర్యాదలు పాటించకుండా ప్రజలకు ఏమి సందేశం ఇవ్వాల ను కుంటున్నారని ప్రశ్నించారు. సభలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ తీరు చూశాక ఆయనకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేయాలేమో అనిపించేలా దిగజారి మాట్లాడటం సరికాదన్నారు. సొంత ఇంటిలో కాల్పులు జరిపి మెంటల్ సర్టిఫికెట్ తెచ్చుకున్న సంగతి తెలుగు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని, మాజీ సీఎం జగన్ గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో ఉండాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృత్తం అయితే తీవ్ర పరిణామాలు మీరు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.

## కేబుల్ వైర్లను దౌర్జన్యంగా కత్తిరిస్తున్న వారిపై ఫిర్యాదు



రేపల్లె, మేజర్‌న్యూస్:శ్రీ షిరిడి సాయి కమ్యూనికేషన్స్ కు సంబంధించిన ఏషియన్ నెట్వర్క్ కేబుల్స్ దౌర్జన్యంగా కత్తిరిస్తూ మా ప్రసారాలను దెబ్బతీసి వినియోగదారుల వద్ద ఉన్న మా ఏషియన్ నెట్వర్క్ కంపెనీ సెటప్ బాక్స్ లను అక్రమంగా తీసుకెళుతున్న మాగంటి సాంబశివరావు అతని అనుచరులపై చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా ఎస్పీకి పట్టణ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సుఖవాసి సతీష్ బాబు తుమ్మల ప్రసాదరావులు అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడు తూ 2017 సంవత్సరం నుండి పట్టణంలో శ్రీ షిరిడి సాయి కమ్యూనికేషన్స్ పేరిట భాగస్వామ్య కేబుల్ నెట్వర్క్ వ్యాపారం నిర్వహిస్తున్నామని మా సంస్థ ఏషియన్ నెట్వర్క్ అనుబంధంగా రేపల్లె నియోజకవర్గం ప్రజలకు టీవీ ప్రసారాలను అందజేస్తున్నామన్నారు చట్టబద్ధంగా మా సంస్థకు అన్ని ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని అయితే పది రోజులు నుండి పట్టణానికి చెందిన మాగంటి సాంబశివరావు అతని అనుచరులు మా సంస్థకు చెందిన ఏషియన్ నెట్వర్క్ కేబుల్ వైర్లను అక్రమంగా దౌర్జన్యంగా కత్తిరించి తన నెట్వర్క్ కు అనుసంధానం చేస్తున్నారని ఆరోపించారు. మా ప్రసారం నిలిచిపోవడంతో వినియోగదా రుల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నా యని మా కేబుల్ నెట్వర్క్ పై అక్రమ దాడులు జరిపి వైర్లు కత్తిరించి వినియోగదారులను మోసం చేసి మాకు నష్టం కలిగిస్తున్న మాగంటి సాంబశివరావు అతని అనుచరులపై తక్షణ చర్యలు తీసుకోవాలని పత్రికా ముఖంగా పోలీసులకు తెలుపుతున్నామ న్నారు నియోజక వర్గంలో 6 వేల కలెక్షన్లు ఉన్నాయని వాటిని కత్తిరించి వేయడం వల్ల సుమారు పట్టణ రూరల్ గ్రామాలలో కలిపి నాలుగు కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## 29న కనిగిరిలో మీకోసం ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఈ నెల 29వ తేది సోమవారం కనిగిరి రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో డివిజనల్ స్థాయి మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ గ్రీవెన్ సెల్ జరుగునని అధికారులు తెలిపారు. గ్రీవెన్ సెల్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, ఆర్డీఒ కేశవర్ధనరెడ్డి, అధికారులు పాల్గొంటారని మండలంలోని రైతులు రెవెన్యూ, భూసమస్యలు, ప్రజాసమస్యలపై ఫిర్యాదు చేసుకోగలరని గ్రీవెన్ సెల్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ కార్యాలయ అధికారులు తెలిపారు.



## గర్భిణీలకు ఐరెన్ మాత్రలు పంపిణీ

రేపల్లె , మేజర్‌న్యూస్: గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని బాపట్ల జిల్లా కేంద్రం హెచ్.యం.ఐ.యస్ వ్యాలిడేషన్ టీమ్ మల్లికార్జునరావు, లక్ష్మణ్ లు సూచించారు. శుక్రవారం మోళ్ళగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో లంకెవానిదిబ్బ విలేజ్ హెల్త్ క్లినిక్ ను సందర్శించి అనంతరం వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటూ వల్ల తల్లి పిల్లకు మంచి ఆరోగ్యం అందుతుందన్నారు. గ్రామంలో ఉన్న గర్భిణీలు, బాలింతలు, బాలికలకు రక్తహీనత పరీక్షలు నమోదు ప్రత్యక్షంగా పరిశీలించారు. పిమ్మట అందరికీ రక్తహీనత వలన కలుగు నష్టాలు, ఆరోగ్య పరమైన ఇబ్బందులు తెలియజేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్న పిల్లలకు ఐరెన్ సిరప్‌లు, పాఠశాలలో పిల్లలకు, అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు ఐరెన్ మాత్రలు ఉచితంగా పంపిణీ చేసారు.చిన్న పిల్లలు, గర్భిణీలు బాలింతలు రక్తహీనత బారిన పడకుండా అంగన్వాడీ కేంద్రాల ద్వారా బలవ ర్ధకమైన పోషణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ వనరులన్నీ క్రమంగా సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోళ్ళగుంట సూపర్వైజర్ వై.వీ రావు, సీ.హెచ్.వోలు లక్ష్మీ దుర్గా, ఎలీజోయానీ, ఏ.యన్.యం సుధా, శైలజ, ఆశాకర్యకర్తలు పాల్గొన్నారు.




## జగన్ మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి బాలకృష్ణకు లేదు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే బాలకృష్ణకు లేదని బాపట్ల జిల్లా వైయస్సార్‌సీపీ యుజవన విభాగం అధ్యక్షుడు కొక్కిలిగడ్డ చెంచయ్య అన్నారు. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తు శు క్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ వేధికగా బాల కృష్ణ చేసిన వాక్యలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవా లన్నా రు. బాలకృష్ణ మతి భ్రమించి ఇలా మాట్లాడుతున్నా రని చెప్పారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఏజీపి రామకోటయ్యకు అభినందనలు

దర్శి, మేజర్‌న్యూస్: అద్దంకి కోర్టుగా ఎ.జి.పిగా నియమితులైనబత్తుల రామకోటయ్యను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. బత్తుల రామకోటయ్య సీనియర్ లాయర్ గా బాపట్ల జిల్లా టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడిగా పనిచేసి న్యాయవాది వృత్తిలో ఎంతోమంది పేదలకు లకు ఫీజు లేకుండా అలాగే తక్కువ ఫీజులతో ఎన్నో కేసులూ వాదించారు. అందరి చేత మంచి లాయర్ గా పేరు తెచ్చుకున్న ప్రజన్యాయవాది, బహుజనుల పట్ల సామాజిక భాధ్యత తెలిసిన సీనియర్ న్యాయవాది బత్తుల రామ కోటయ్య అద్దంకి ఏజిపిగా నియమితులైన సందర్భంగా బల్లికురవ మండలం ఎస్ ఎల్ గుడిపాడు సర్పంచ్ పసాల నాగేశ్వరరావు జ్యోతి ప్రభుదాసు, బోరుబోయిన వీర



రాఘవులు దూళిపాళ్ల బ్రహ్మయ్య పలువురు వివిధ రంగాలకు చెందిన వారు వ్యక్తిగతంగా స్నేహపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. వారికి ఏజీపీ పదవి ఇవ్వడం ఆ పదవికే వన్నెతెచ్చినట్లు అయిందని ఇలాంటి వారిని ప్రోత్సహించటం మంచి పరిణామం అని రామకోటయ్య భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులను అలంకరించాలని కోరుకుంటున్నామని ఉపాధ్యాయులు బొమ్మనాబోయన నాగరాజు, సుబ్బరాజుఎం సూర్యప్రకాశ్ అద్దంకిలోని ఏజిపిబత్తుల రామకోటయ్య నివాసంలో కలిసి దుశ్శాలువ పూలమాల బొకేతో ఘనంగా సత్కరించి అభినందనలు. ఇందుకు సహకరించిన అద్దంకి నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు.




## తపాల బీమా సేవలను ప్రజలకు తెలియజేయండి

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో శుక్రవారం నాడు జరిగిన భీమా సంకల్ప సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చల్లా అప్పారావు విజయవాడ రీజనల్ అసిస్టెంట్ డైరెక్టర్ ( మెయిల్) ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మార్కాపురం డివిజన్ ఉద్యోగులు తపాల జీవిత భీమా సేవలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని ఆయన ఆదేశించారు తపాల సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో ఆయన తెలియజేశారు ఈ సమావేశంలో డివిజనల్ తపాలా సూపరిండెంట్ జీవి శ్రీనివాసులు అసిస్టెంట్ సూపరిండెంట్ పోస్ట్ మదన్మోహన్ మరియు ఇతర తపాలా సిబ్బంది పాల్గొన్నారు.




## పరిశుభ్రతపై సామాజిక స్పృహ కలిగి ఉండాలి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నగంజాం గ్రామంలో మండల ఎంపిడిఓ ధనలక్ష్మి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నందు సర్పంచులు, కార్యదర్శిలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.ఇ సందర్భంగా ఎపిడిఓ మాట్లాడుతూ పరిశుభ్రత కార్యక్రమాల్లో పౌరులు వ్యక్తి గత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రతపై సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ధనలక్ష్మి,సర్పంచులు రాయని అత్మరావు, శివకుమారి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీలో ఆదాయ వనరులు సమకూర్చుకోవాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: గ్రామ పంచాయతీలు సొంతంగా ఆదాయ వనరులు సమకూర్చుకుంటూ గ్రామ పంచాయితీల అభివృద్ధికి పాటుపడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌కు ఏర్పాటు చేసిన 2 రోజుల శిక్షణా శిబిరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన శిక్షణ శిబిరంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఇంటి పన్నులు, కొళా యి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులు, షాపుల పన్నులు, చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాల్లో ఉండే వర్మీ కంపోస్ట్, ఖాళీ సీసాలు, ప్లాస్టిక్ బాటిల్స్, అట్ట పెట్టల అమ్ముట ద్వారా పంచాయితీలకు ఆదాయ వనరులను సమకూ ర్చుకోవచ్చని తెలిపారు. సచివాలయ సిబ్బంది పంచాయతీ నిధులు పెంచుకొనుటలో తమ వంతు సహకారము పంచాయతీ కార్యదర్శులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.




## మహిళలకు వైద్య పరీక్షలు

బాపట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని అడవి సచివాలయం పరిధిలో ఉన్న మహిళలకు జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ విజయమ్మ ఆదేశాలమేరకు శుక్రవారం ఎంపీడీఓ ఆధ్వర్యంలో స్వస్థ్ నారి స్వస్తిక్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహిళలకు క్యాన్సర్స్‌పై అవగాహన కల్పించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మహిళలు ఆరోగ్యంపట్ల అవగాహన కల్పించాలన్నారు. ఏ చిన్నపాటి సమస్య ఎదురైనా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడవి 2 సచివాలయం పంచాయతీ మహిళలు, శానిటరీ వర్కర్స్, వైద్య పరీక్షలు చేయించుకు న్నా రు. ఈ పరీక్షలకు 150 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ నరేంద్ర, సచివాలయం సిబ్బంది సుధారాణి, సిహెచ్ సునీత, ఆషాపర్వీన్, స్వర్ణలత వెంకటరమణ హారతి అతిమిల, మహిళలు ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడపరాదు: ఎస్సై కె.మాధవరావు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనిగిరి టు కంభం రోడ్డు నందు శుక్రవారం వాహనాలను ఎస్సై కె.మాధవరావు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు హెల్మెట్ ధారణ లేకుండా వాహనాలు నడపడం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు. ప్రస్తుతం ఆర్ అండ్ బి రోడ్డు డబల్ రోడ్డు చేస్తున్నందువల్ల డ్రైవర్లు గమనించి వాహనాలు నడపాలని తెలియజేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారిని పరిశీలించి ఈ చలానా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కనకదుర్గ ఆలయ కమిటీ సభ్యులుగా జీవి



రేపల్లె, మేజర్‌న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమైన విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ పాలకమండలి సభ్యులుగా రేపల్లె నియోజకవర్గం చేనేత సామాజిక వర్గానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు జీవి నాగేశ్వరరావు ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇంతటి గొప్ప పదవిని అందించిన రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు ఆయన సోదరులు శివప్రసాద్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ మంత్రి నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జి వి నాగేశ్వరరావు ను తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్)పట్టణ మండల పార్టీ అధ్యక్షులు మేక రామకృష్ణ, రేపల్లె రామాం జనేయులు,కృష్ణా పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీ ధరరావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము,తెలుగు యువత పట్టణ అధ్యక్షులు షేక్ నాగూర్, చెరుకుపల్లి, నగరం నిజాంపట్నం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతా ఏడుకొం డలు, చింతల సుబ్బారావు, దండుప్రోలు వెంకటేశ్వరరావు (డి వి ఆర్) రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, గోగినేని పట్టాభి రామారావు, పరిటాల యవసేన అధ్యక్షులు దండమూడి ధరణి కుమార్ తదితరులు జీవీ నాగేశ్వరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

## నేడే రీసర్వే గ్రామసభ



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ప్రభాకరరావు అన్నారు. మండలంలోని చిన్నగంజా రెవిన్యూ గ్రామంలో జరగనున్న మూడో విడత భూముల రీ సర్వే కార్యక్రమ గ్రామ సభ నేడు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శనివారం చిన్నగంజాం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం పది నుండి ప్రారంభమైయ్యే గ్రామ సభ నందు చిన్నగంజాం రెవిన్యూ గ్రామ పరిధిలో ఉన్న చిన్నగంజాం, సోపిరాల, మున్నంవారిపాలెం, రాజుబంగారు పాలెం, కొత్తపాలెం, పల్లెపాలెం రైతులు అందరు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.అలాగే గ్రామంలోని భూములు ఆన్లైన్లో నమోదు చేసుకునేందుకు, భూ సమస్యను పరిష్కరించుకునేందుకు చిన్నగంజాం రెవిన్యూ గ్రామ రైతులు అందరూ తప్పక హాజరు కావాలి అని తెలియచేశారు.

## మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎంపిక

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండల పంచాయతీ కార్యదర్శుల సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో నూతన పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది. అల్లూరు పంచాయతీ కార్యదర్శి కె. విజయ అధ్యక్షునిగా, ఈతముక్కల కార్యదర్శి బూచేపల్లి నారాయణ ను ప్రధాన కార్యదర్శిగా , రాజుపాలెం కార్యదర్శి కిరణ్ ను గౌరవ సలహాదారుగా ఎన్నుకోవడం జరిగింది. నూతన పంచాయితీ కార్యవర్గాన్ని కొత్తపట్నం ఎంపీడీవో అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## పంచాయతీల ఆదాయ అభివృద్ధికి కృషిచేయాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక ఇంజనీరింగ్ సహాయకులు సమన్వయంగా పంచాయతీల ఆదాయ వనరుల అభివృద్ధికి కృషిచేయాలని ఎంపిడిఒ ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామాలకు సంభందించి ఆదాయ మార్గాలను అన్వేషించి అవకాశం ఉన్న ఆదాయ వనరులపై ప్రత్యేకశ్రద్ధ వహించి గ్రామపంచాయతీల అభివృద్ధికి సమిష్టిగా కృషిచేయాలని సూచించారు. శిక్షణా కార్యక్రమానికి మండలంలోని కేవలం ముగ్గురు సర్పంచులు హాజరవడం గమనార్హం. కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రతాప్ రెడ్డి, ఏపీఓ శ్రీనివాసనాయక్, డిప్యూటీ ఎంపిడిఒ రమణయ్య, మండల పరిషత్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సెయింట్ థెరీసా చర్చిలో కొనసాగుతున్న నవదిన వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శుక్రవారం సెయింట్ థెరిస్సా చర్చిలో నవదిన వేడుకలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. శుక్రవారం ముఖ్య అతిథిగా పాల్గొన్న రెవరెండ్ ఫాదర్ లూకాస్ 'దేవుని పండుగ దినాలను ఎలా జరుపుకోవాలి' అనే అంశంపై భక్తులకు వివరించారు. అనంతరం దివ్యస ప్రసాదం దివ్య బలి పూజ సమర్పించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ డిఎస్ పాల్, అసిస్టెంట్ ఫాదర్ హృదయ రాజు ఈరోజు కొనియాడ పడుతున్న గోపాలనగరం, ఎక్స్టెన్షన్, ఏడు గుండ్లపాడు సంఘ పెద్దలు కన్నా బాలశౌరి ఆధ్వర్యంలో చిన్నతరేసి అమ్మవారిని అలంకరించి ప్రార్థనలు నిర్వహించారు.

